166. <u>అఖండార్ధము</u> :

1. ఆత్మ అనునది ఒకటే. అదియే లోకములో ఉన్న అన్నివస్తువుల రూపముగా మారి యున్నది. ఈ వస్తువులన్నియు కలిసి ఒకే పదార్ధము. అదియే ఆత్మ - పరమాత్మ. అనేక రూపములుగా మారినను అవి అన్నీ కలిసి ఒకటే పదార్ధము. " తత్వమసి " , " అహం బ్రమ్హాస్మి " అను మహావాక్యముల ప్రకారము జీవుడు, పరమాత్మ ఒకటే. ఇంతే కాక, జీవము లేనట్లు కనుపించు సమస్త పదార్ధములు భగవంతుడే. ఈ మహావాక్యము అన్ని తత్వములకు వర్తించును. అన్ని తత్వములు పరమాత్మలోనుండి పుట్టినవే. కనుక అన్నియు పరమాత్మయే. బంగారముతో చేయబడిన ఆభరణము బంగారమే; మట్టితో చేయబడిన కుండ మొదలగునవి మట్టియే యగునట్లు.

2. " సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వ మాశ్రితః l సర్వధా వర్తమానోపి సయోగీ మయి వర్తతే ll. " ( శ్రీమద్భగవద్గీత - 6 -31) " తత్వం పదార్ధముక్త్యైవం అఖండా రో నిరూప్యతే l బ్రమ్హాది స్తావరాంతేషు భూతేషూచ్చావచేషు యః l నిర్విశేషం చిదానందం మామద్వైతం నిరంజనం l గుణరూపక్రియావస్తు విక్రియా ద్యేక హేతుకం l భేదం త్యక్త్వాం ధ్యజం శుద్ధం సచ్చిన్మాత్రతయా స్థితం l తత్పదార్థైక లక్షస్య త్వమో లక్ష్యేణ సాక్షిణం l ఇహైకత్వం శ్రుతౌ సిద్ధమత్యంతాభేద మాస్థితః l అహం బ్రమ్హేతి వేదాంతవాక్య జజ్ఞాన చక్షుషా l అపరోక్షీ కరోత్యాశు త్యక్త్వా విద్యాం చతత్కృతాం l కృతకృత్య తయా సోయం జీవన్ముక్త ఉదారధీః l యావత్తస్య శరీరాది దర్శినం చాను వర్తతే l ఆభాస మాత్రం బుద్ధ్యస్వ యదా స్వాప్నస్య దర్శనం l ప్రారబ్ధకర్మ ప్రాబల్యాత్తావత్కర్మాణి వా త్యజన్ lకుర్వన్వా విహితం కర్మనిషిద్ధం వా సమాచరన్ l యేనకేనాపి రూపేణ యోగీన్వ్యాహరన్నపి l బ్రమ్హాస్మీతిధియా విద్వాన్మయ్యేవ పరమాత్మని l మక్యేన వర్తతే నిత్యమద్వైతే వైష్ణవే పదే l నిత్య ముక్తస్వభావ త్వాత్కర్మభిర్నైవ లభ్యతే l ధర్మాధర్మాద్యతీతే హి పదే నిత్యం విరాజితే ll ." ( గీతాభావప్రకాశము - 6 - 151 to 160) (నిర్విశేషుడు, చిదానందుడు, నిరంజనుడు, గుణరూపక్రియా, వస్తు విక్రియములు మొదలగువాటికన్నింటికి ఒకే కారణమైనవాడు; తనుగాక ఇతర పదార్ధమనునది లేనటువంటివాడు, మీద చతుర్ముఖబ్రమ్హ మొదలు క్రిందను స్థావరముల వఱకు గల సమస్త భూతముల్ అయందు ఇవి ఉచ్ఛమైనవి ఇవి నీచమైనవి అను విచక్షణ లేకుండా అన్నిటి యందు సన్మాత్రముగాను, చిన్మాత్రముగాను, ఉన్న భగవంతుని ఉపనిషత్తులలో చెప్పబడిన " అహం బ్రమ్హాస్మి " అను మహావాక్యము ప్రకారము ' అహం ' పదలక్ష్యార్ధము, ' త్వం ' పదలక్ష్యార్ధము తెలుసుకొని యున్నవాడు. ప్రారబ్ధకర్మ వశమున విహితమైనది కాని, నిషిద్ధమౌనది కాని, కర్మచేయుచు జీవన్ముక్తుడై ఎల్లపుడు నాయందే ఐక్యమయి నా యందే వర్తించును - అనగా, వైష్ణవపదమైన పరమపదమందే, పరంధామమందే - వర్తించును, " పరంధామమూర్తిం ". ( శ్రీ రామ కర్ణామృతం - 2 - 92) అని ఉన్నది కనుక, "క" పరబ్రమ్హమనంగా l బరతత్వమనంగ బరమ పదమ నగను నీ l శ్వరుడన గృష్ణుడన జగ l ద్భరితుడు నారాయణుండు దా వెలుగొందున్ ll "( శ్రీమదాంధ్ర మహాభాగవతము - 11 - 51) అని కూడా ఉన్నది కనుక, పరంధామమే పరబ్రమ్హ, పరబ్రమ్హమే పరంధామము, లేక పరమపదము. వైకుంఠమనినను, వైకుంఠుడనినను ఒకటే - వైకుంఠమే వైకుంఠుడు, వైకుంఠుడే వైకుంఠము )

3. " యస్యాత్మా సర్వభూతానామాత్మభూతస్స ఈ దృశః l అఖండాద్వైత నిష్ఠస్సన్ త్యక్త భేదమతిః పుమాన్ l సర్వ భూత ఆత్మ భూతశ్చాత్మా యస్యేతి విగ్రహే l జడా జడాత్మకం విశ్వం పశ్యన్నాత్మ మయం మునిః l ఉభయత్రాస్య ఖండార్థ బోధ సిద్ధిరితీరితా l ఈ దృశః తత్వ దృక్కుర్వన్నపి లోకదృశా క్రియాః l తాభిర్న లిప్యతే యస్మాత్స్వదృష్ట్యా తదభావతః ll

(గీతాభావప్రకాశము - 5 - 73 to 76). (ఎవని ఆత్మ సర్వభూతములకు ఆత్మ భూతమైనది అని ఎవడు భావించునో, అతడు సర్వభూతాత్మ భూతాత్ముడు - సర్వ భూతములకు తనే భూతాత్మ అయినవాడు . అనగా, - సర్వాత్ముడు అయిన భగవంతుడు తానే అను భావము కలవాడు; తనలోనున్న ఆత్మయే అన్నింటిలోనున్న ఆత్మ, ఈ రెండూ ఒకటే, వేఱు కాదు; జీవాత్మ పరమాత్మలకు భేదములేదు, ఆరెండూ ఒకటే అను భావము కలవాడు - అనగా, సమస్త జీవులతో నిండియున్న ఈ ప్రపంచమంతయు ఆత్మమయము - ఇందులో మఱియొక వస్తువు లేదు - "క" హరిమయము విశ్వమంతయు| హరి విశ్వమయుండు; సంశయము పని లేదా I హరి మయము గాని ద్రవ్యము| పరమాణువు లేదు వంశపావన I వింటే II-" ( శ్రీమదాంధ్ర మహాభాగవతము - 2 - 1 -17). ఈ ప్రకారముగా అట్టి ఆత్మ తానే అని భావించువాడు. ఈ ప్రకారముగా సమస్త భూతములకు ఆత్మకు ఐక్యమే అఖండార్థము. ఇట్లు అఖండార్థము తెలిసినవాడు - భగవత్తత్వమును యథార్థముగా తెలిసినవాడు - లోకదృష్టిలో ఏ పని చేసినను, తన దృష్టిలో - అనగా, పరమార్థదృష్టిలో ఆ పనులు తనను అంటవు - అవి ఫలమును కలుగచేయవు).

4. భగవంతుడు అపరిచ్ఛిన్నుడు; అందుచేత అఖండము, పూర్ణుడు, పూర్తిగా సృష్టి అంతటిలోను వ్యాపించియుండు వాడు . (చూడుము : - ' అఖండము ' )

167. <u>అఖండైకరసం</u>:

1. నిర్విశేషతైకస్వభావం. ( వేరు చేయ వీలులేని ఒకే స్వభావము కలవాడు). ( ఎప్పుడూ ఒకే రసముగా ఒకే స్వభావముతో, ఒకే తత్వమువలె నుండువాడు. ఏ ఉపాధిలోనున్నను, ఒకే మాదిరిగా నుండు వాడు; ప్రపంచమంతా నిండి ఉన్నను అంతా తాను ఒకటే అయి యున్నవాడు; నిర్విశేషుడు - విశేషములు, అవయవములు వంటివి లేనివాడు; విశేషములులేక అంతా ఒకటే అయిన రూపము గలవాడు).

2. "యచ్చ కించిత్ జగత్సర్వం దృశ్యతే శ్రూయతే(అ)పివా I అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణస్థితః " (మంత్రపుష్పము) (జగత్తులోనిది ఏ కొంచెమో మనకు కనబడుచున్నది, లేక ఇంకా ఉన్నదని తెలిసినవారు చెప్పగా వినుచున్నాము - ఇదిగాక ఇంకా జగత్తు ఎంత ఉన్నదో అంత ప్రపంచమును, దానిలోపల, బైట - ఏమీ మినహాయించకుండా - నారాయణుడు వ్యాపించియున్నాడు - లోపల, బైట అనుటవల్ల పూర్తిగా వ్యాపించి యున్నాడనిన్నీ, ఉన్నదంతా ఒక్క భగవంతుడేయని స్పష్టమగుచున్నది. "( ఉండేదీ రాముడొకడు; ఊరక చెడిపోకే మనసా)"

168. <u>అఖండబోధం</u>: అపరిచ్ఛిన్న జ్ఞాన స్వరూపం. (భగవంతుడు మితిలేని జ్ఞానమే స్వరూపముగా గలవాడు; సర్వజ్ఞుడు - "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" -చిత్ ఘనం)

169. <u>అఖిలం</u>:

1. నాస్తి ఖిలం అవశిష్టం యస్య; సమస్తం; అశేషం. ( మిగులు లేనిది; అంతా; ఖిలము కానిది )

2. వేశ్మాద్య శేష ప్రపంచం. (సమస్త ప్రపంచము).

3. ఖిలం నాస్తీ త్యఖిలం, కార్యేషు బ్రహ్మణః సృష్ట్యాది వ్యాపారే అవిషయభూతం నకించి దస్తీత్యర్థః (ఖిలం లేనిది అఖిలం, బ్రహ్మ యొక్క సృష్టి మొదలగు కార్యములందు విషయము కానిది ఏ కొంచెమైనదియు లేదు).

4. అఖిల శబ్దేన చిదచిద్భే దోపి అభి ప్రేతం. ( అఖిలమను మాట చేత చిత్, అచిత్ కూడా అను అభిప్రాయమే - చిత్, అచిత్ (ఆత్మ, అనాత్మ) అనునవి రెండునూ చెప్పినట్లే యని అభిప్రాయము).

170. <u>అఖిలకారక శక్తిధరః</u> :

1.అఖిలానాం ప్రాణినాం యోనిః కారకాణి ఇంద్రియాణి, తేషాం శక్తిః ధారయతి, ప్రవర్తయతి ఇతి.

www.akshamala.org

(సమస్తమైన ప్రాణులయొక్క ఇంద్రియముల శక్తిని ధరించువాడు. - లేక, ప్రేరేపించువాడు; సమస్త ప్రాణులయొక్క యోని - జన్మ స్థానము అయినవాడు).

2. నిమిత్తోపాదాన సంప్రదానాపాదానాది కరణాద్యాత్మ కాని కారకాణి, తత్తచ్ఛక్తీశ్చ ధరుతీతి తథా - సకల కారక తత్తచ్ఛక్తి నిర్వాహకః ఇత్యర్థః. (కారకము అనగా నిమిత్తోపాదాన సంప్రదానాపాదనములు - మొదలగు కారణములు. వాటి శక్తిని ధరించినవాడు - సమస్తమైన కారణములను, వాటి శక్తులను నిర్వహించువాడు). సృష్టి మహా విశాలమైనది. దానిలో అసంఖ్యాకములైన వస్తువులున్నవి. అన్నింటిని పుట్టించుటకు అనంతమైన శక్తి గలవాడు భగవంతుడు. సృష్టికి ఆదిబీజము తానే యగుచు అఖిల కారణవస్తువులలోనుండి వాటి కార్యవస్తువులను సృష్టించుటకు వలయు బీజము కూడా తానే - " బీజం మాం సర్వభూతానాం విద్ధిపార్థ I సనాతనం II" (శ్రీమద్భగవద్గీత - 7 - 10) - ' సనాతనం ' అనుటవలన సృష్టి ప్రారంభమునుండి ఇప్పటి వరకు, ఇక ముందు కూడా భూతములన్నింటికీ, ఒక్కొక్క దానికీ, బీజము తానే - అతను కారణవస్తువులో లేనిదే అందులోనుండి కార్య వస్తువు పుట్టదు- " గగనంబు గాలమాయాంశ యోగంబునం బుండరీకాక్షు నిరీక్షణంబున స్పర్శ తన్మాత్రంబు వలన వాయువు గలిగించె. పవనుండు నభోబలంబున రూప తన్మాత్రంబువలన లోకలోచనంబైన తేజంబును త్పాదించె. తేజంబుగాల మాయాంశ యోగంబున నుత్తమ శ్లోకుని విలోకనంబున బవమానయుక్తంబగు రస తన్మాత్రంబువలన నంబువులం బుట్టించె." - ( శ్రీ మదాంధ్ర మహాభాగవతము - 3 - 5 - 202). (చూడుము ' బీజము ').

171. <u>అఖిల కారణః</u> : సర్వకారక రూపః - (అంతటికీ, అన్నింటికీ కారణమైనవాడు - పరమాత్మ. ప్రపంచమంతా, ప్రపంచములోని వస్తువులన్నియు - కార్యములే ఈ వస్తువులన్నీ కలిసి ఒక పెద్దకార్యము - ప్రతి కార్యమునకు కారణముండవలయును- "కారణేన వినా కార్యం నాస్తి" - కారణము లేనిదే కార్యము లేదు, కలుగదు - ప్రపంచమును ఈ పెద్దకార్యమునకు, ప్రపంచములో వేలు వేలుగా కార్యములై ఉన్న సమస్త వస్తువులకు - అఖిలమునకు - కారణమైనవాడు భగవంతుడే).

172. <u>అఖిల జీవనికాయ కేతువు</u> : నిఖిల ప్రాణినాం అపి ఆవాసస్థాన రూపః (సమస్త ప్రాణులకు నివాస స్థానమైనవాడు ) - (చూడుము -'వాసుదేవుడు ' ; ' నారాయణుడు ' )

173. <u>అఖిలదర్శనుడు</u> : సర్వమును చూచువాడు; సర్వసాక్షి; అన్నింటిలోను భగవంతుడు సూక్ష్మ రూపములో నుండుట వలన అంతటిని, అన్నింటిని చూచువాడు.

174. <u>అఖిలదేవతాత్మా</u> :

1. అఖిల దేవతాంతర్యామి తయా తత్స్వరూపః. (సమస్త దేవతలలోను అంతర్యామిగా నుండుటవలన ఆయా దేవతా స్వరూపములుగలవాడు, ఆయా దేవతాస్వరూపములు తానే అయినవాడు).

2. "యద్యపి దేవతాః సర్వామమైవ తనవో హరేః I తత్పూజనం మమైవాస్తి పూజనం పరమార్థతః I సమస్తాంతర్యామి తయం ఫలదాతా హమేవచ I"(గీతాభావప్రకాశము -7-142, 143). (దేవతలందఱూ నాశరీరములే. అందుచేత పరమార్థదృష్ట్యా వారిని పూజించిన నన్ను పూజించినట్లే. - ఎందుచేత ననగా దేవతలతోపాటు అన్నింటిలోను అంతర్యామిగా నేను ఉండుటచేతను, వారిచ్చునట్టి ఫలము యదార్థముగా నేనే ఇచ్చుట చేతనున్నూ).

3. తస్యా శ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః I సబ్రహ్మా స శివస్సహరి స్సేంద్రస్సో (అ)క్షరః పరమస్స్వరాట్ I " (మంత్రపుష్పము).

(జఠరాగ్ని శిఖామధ్యను పరమాత్మ యున్నాడు. ఆ పరమాత్మయే బ్రహ్మ, అతనే శివుడు, అతనే విష్ణువు

www.akshamala.org

- త్రిమూర్తులు అతనే అన్నమాట - అతనే ఇంద్రుడు, అతనే అక్షరపరబ్రహ్మ , అతనే పరముడు, అతనే స్వరాట్ - అనగా, స్వయం ప్రకాశరూపుడు).

4. "ఓం తద్బ్రహ్మ, ఓం తద్వాయుః, ఓం తదాత్మా, ఓం తత్సత్యం, ఓం తత్సర్వం, ఓం తత్పురోం నమః " (మంత్రపుష్పము)

( ' తత్ ' అనగా పరబ్రహ్మ యనియే యర్థము - నిర్దేశము - ఓం తత్స దితి నిర్దేశో బ్రహ్మణ స్త్రి విధః స్మృతః " ( శ్రీమద్భగవద్గీత -17 - 23) - ' ఓం ' అనినను , ' తత్ ' అనినను, ' సత్ ' అనినను, ఈ మూడు విధముల పరబ్రహ్మమే నిర్దేశింప బడుచున్నాడు). ప్రణవాత్మకము, ' తత్ ' అను పదార్థము - అదియే పరబ్రహ్మము, అదియే వాయువు, అదియే ఆత్మ, అదియే సత్యము, - అనగా, సత్పదార్థము - త్రికాలములందు ఉండునది, అదియే సర్వమున్నూ, - సమస్తమున్నూ - ఈ సృష్టి లో ఉన్న సమస్త వస్తువులు ఆ పరబ్రహ్మయే).

5. త్వం యజ్ఞ స్త్వం వషట్కార, స్త్వమింద్ర, స్త్వం రుద్ర , స్త్వం విష్ణు, స్త్వం బ్రహ్మ, త్వం ప్రజాపతిః " (మంత్రపుష్పం).

(తత్పదార్థముగా నిర్ణీతమైన నీవే యజ్ఞము, - యజ్ఞరూపుడవు నీవే, వషట్కారము నీవే, ఇంద్రుడవు నీవే, నీవే బ్రహ్మవు, రుద్రుడవు నీవే, నీవే విష్ణువు, నీవే ప్రజాపతివి - అనగా, పరమాత్మయే ఈ రూపములన్నియు ధరించినవాడు).

6. వాయుర్యమోగ్నిర్వరుణ శ్శశాంకః ప్రజాపతిస్త్వం ప్రపితామహశ్చ " ( శ్రీమద్భగవద్గీత - 11 - 39)

(నీవే వాయువు, నీవే అగ్నివి, నీవే వరుణుడవు, నీవే చంద్రుడవు, నీవే ప్రజాపతివి, - కొంతమంది దేవతులనే ఇక్కడ చెప్పుటచే మిగిలిన దేవతలనందఱిని చెప్పినట్లే భావింపవలెను).

175. **అఖిలదృక్** : సర్వజ్ఞః; ద్రష్టా ; సర్వ బుద్ధి సాక్షీ - (సర్వమును తెలిసినవాడు; ద్రష్ట; సమస్తమైనవారి బుద్ధికిని సాక్షి అయినవాడు - సమస్తమును చూచువాడు గనుక సాక్షి).

176. **అఖిలధర్మసేతువే** : అఖిలానాం ధర్మాణాం సేతవే, మర్యాద రూపాయ. (సమస్త ధర్మములకు మర్యాద రూపుడైనవాడు).

177. **అఖిలనేత** : సర్వమునకు ప్రభువు; సర్వమును నడుపువాడు, నడిపించువాడు.

178. **అఖిలవిత్** : సర్వజ్ఞః (అన్నింటిని తెలిసినవాడు - " యస్సర్వజ్ఞ స్సర్వవిత్ " - భగవంతుడు సర్వజ్ఞుడు అని శ్రుతి చెప్పుచున్నది. ఈ చిత్ర విచిత్రమైన సృష్టిని చేయుటలో, నడుపుటలో, అంతమొందించుటలో ఒక క్రమమైన పద్దతిలో నేర్పరియైనవాడు - "సర్వజ్ఞ నామధేయము I శర్వునకే; రావుసింగ జనపాలునకే I యుర్విం, జెల్లును తదన్యుని I సర్వజ్ఞుండనుట కుక్క సామజమనుటే II. " జ్ఞానమిచ్ఛేత్ మహేశ్వరాత్ " జ్ఞానము కొఱకు మహేశ్వరుని - పరబ్రహ్మను - ఉపాసించవలెను అని యున్నది).

179. **అఖిలభువనం** : అఖిల శబ్దేన సర్వ దేశ, సర్వ కాల వర్తీన్యండ జాతాని వివక్షితాని. (సర్వలోకములందున్నూ, సర్వకాలములందున్నూ ఉన్నటువంటి బ్రహ్మాండములన్నింటినుండి పుట్టినవి అన్నియు).

180. **అఖిలలోకనిదానం** : అఖిల లోకస్య విశ్వస్య నిదానం ఆది కారణం - "నిదానం త్వాది కారణం" ఇత్యమరః. (సమస్త లోకములకు, సమస్త ప్రపంచమునకును, ఆదికారణము - మొదటి కారణమైనవాడు . ' నిదానం ' అనగా ఆదికారణము అని అమరము చెప్పుచున్నది. పుట్టినవస్తువు కార్యము. అది ఎందులోనుండి పుట్టినదో అది దానికి కారణము. పరబ్రహ్మమునుండి ప్రకృతి, దానిలోనుండి మహత్తత్వము, దానిలోనుండి - ఒకదానిలో నుండి ఒకటిగా - ఈ సృష్టిలోని

www.akshamala.org

వస్తువులన్నియు పుట్టినవి. అందుచేత ఈ సృష్టిలోని వస్తువులకు - ఈ సృష్టికి - అవి ఎందులోనుండి పుట్టినవే అవి వాటి వాటికి కారణములుకాగా, అన్నింటికి మొదటి కారణము - ఆదికారణము - పరబ్రహ్మమే).

181. <u>అఖిల సంశయాధి</u> : అఖిల సంశయానాం ఆధిః = అధీయంతే అస్మిన్నితి ఆధిః అహంకారః. (సమస్తమైన సంశయములకు స్తానము - అహంకారము).

182. <u>అఖిల సత్వ నికేతః</u> :

1. అఖిలాని సత్వాని నికేతః యస్య తథా తస్య భావః సత్తా; సర్వభూతావాసం. (సమస్త తత్వములు నివాసమైనవాడు; సమస్తభూతములందు నివసించువాడు).

2. అఖిల సత్వానాం సర్వేషాం జంతూనాం నికేతః , ధారకతయా అఖిలాంతరాత్మా. (సమస్త సత్వములయొక్క - అనగా, సత్వముగల సమస్త జంతువుల యొక్క - ఆవాసము - అఖిలాంతరాత్మ యగుటవలన, సమస్తమునందు అంతరాత్మగా నుండుటవల్ల -).

183. <u>అఖిల సత్యమూర్తి</u> : నిఖిలప్రాణి సంఘాత శరీరకః , తత్తద్దేవతా రూపేణ తత్తత్ఫలదాతా. (సమస్త ప్రాణి సమూహము శరీరముగా గలవాడు; ఆయా దేవతల రూపములతో ఆయా ఫలమునిచ్చువాడు).

184. <u>అఖిల హేతు హేతుః</u> : అఖిల హేతూనాం పంచ భూతానాం హేతుః . (సమస్తమైనవాటికి కారణములయిన పంచభూతములకు కారణమైనవాడు - కారణములకు కారణము, మూల కారణము).

185. <u>అఖిలాత్మా</u> :

1. అఖిలస్య జగతః ఆత్మా. (సమస్త జగత్తునకు ఆత్మ అయినవాడు).

2. అఖిలానాం జీవానాం ఆత్మభూతః. (సమస్త జీవులకు ఆత్మ అయినవాడు).

3. హంతృ హంతవ్యా ద్యంతరాత్మా . (చంపెడు వారి యొక్క, చంపబడు వాళ్ళయొక్క అంతరాత్మ అయినవాడు).

4. సర్వాంతర్యామి. (అన్నింటియందును అంతరాత్మగా నున్నవాడు).

5. సర్వాత్మా (అందటికి ఆత్మ అయినవాడు).

6. విశ్వాత్మా - ( విశ్వమనగా ప్రపంచము. ప్రపంచమంతటికి ఆత్మ అయినవాడు - విశ్వములోనున్న అన్నింటికీ ఆత్మ అయిన వాడు).

7. అఖిల శరీరకః. (సమస్త వస్తువులు తన శరీరమే అయినవాడు).

8. "అహమాత్మా గుడాకేశ I సర్వభూతాశయస్థితః " ( శ్రీమద్భగవద్గీత - 10 - 20)" హృద్దేశే సర్వ భూతానాం అంతర్యామితయా స్థితః I ప్రత్యగాత్మనా చైవ --- II" (గీతాభావప్రకాశము -10 - 97, 98). (సమస్త భూతముల హృదయమందు అంతర్యామిగా భగవంతుడున్నాడు).

9. "నీ" అఖిలభూతములందు నాత్మ రూపంబున నీశుండు హరియుండు నెల్లప్రొద్దు I బుద్ధ్యాది లక్షణంబుల గానబడును- II" ( శ్రీమదాంధ్ర మహా భాగవతము - 2 - 2 - 36). (సమస్త భూతములందు ఆత్మ రూపములో భగవంతుడుండును. బుద్ధి మొదలగు లక్షణంబుల చేత ఉన్నట్టు తెలియ వచ్చును. అందుచేత అతను అఖిలాత్మ. సమస్త భూతములలోను ఆత్మగా ఉన్నట్లు తెలియడమెట్లనగా బుద్ధి మొదలగు లక్షణములచేత, అనగా, మనోవృత్తులవలన, ఇంద్రియముల పనులవల్ల తెలియనగును. లోపల ఆత్మగా భగవంతుడు ఉండని యెడల మనస్సు, ఇంద్రియములు వాటి వాటి పనులు చేయనేరవు).

186. <u>అఖిలాధారుడు</u> :

1. "క" వినువత్స I నీవు నన్న I డిగిన ప్రశ్నకు నుత్తరంబు కేవల పరమం I బును,

బ్రహ్మంబై యఖిలం I బునకు నాధార హేతుభూతము సుమ్మీ II "క" హరి భగవంతుడనంతుడు I కరుణాంబుధి సృష్టి కార్య కారణ హేతు I స్ఫురణుండప్పిబుకంటెం I బరుడెవ్వడు లేడు, తండ్రి, పరికింపంగన్ II" (శ్రీమదాంధ్ర మహాభాగవతము -2 - 6 - 103).

187. <u>**అఖిలాస్పదుడు**</u> :

1. సమస్తవస్తువులకు స్థానమైనవాడు; సమస్తవస్తువులు ఉండుటకు ఆధారమైన వాడు. (సృష్టికి ముందు సమస్త వస్తువులు తనలో సూక్ష్మరూపమున లీనమై యుండుటవలనను, స్థితికాలములో సమస్త వస్తువులు తన శరీరమైన విశ్వములోనే - విశ్వరూపములోనే - యుండుటవలనను, సృష్టి సమయములో తననుండే సమస్త వస్తువులు పుట్టుట వలనను అఖిలాస్పదుడు).

2. "అఖిలాస్పదం దశరథాత్మజం చింతయే II". (శ్రీరామ కర్ణామృతం - 2- 72). (అన్నింటికీ ఆధారమైన దశరథుని కుమారుడైన శ్రీరామచంద్రుని గురించి చింతించుచున్నాను).

188. <u>**అఖిలావాసః**</u> : సర్వస్య ఆశ్రయః. (సర్వమునకు - అన్నింటికీ ఆశ్రయమైనవాడు, సమస్త వస్తువులు సూక్ష్మరూపములో సృష్ట్యాదిని సృష్ట్యంతమందు భగవంతునియందే ఉండుట వలన వాటి అన్నింటికినీ ఆశ్రయమైనవాడు - సమస్తవస్తువులలోను తాను ఉండుటవలన అవి తనకు నివాసస్థానముగా గలవాడు; సమస్తవస్తువులు తన విశ్వరూపములో ఉండుటవలన వాటికి తనే ఆవాసము)

189. <u>**అగము**</u> : నగచ్ఛతీత్యగః. (కదలనిది; పర్వతము, చెట్టు).

190. <u>**అగణితఫలదాయకః**</u> : అగణితం సంఖ్యా రహితం ఫలం మనో వాంఛితం, తస్య దాయకః ప్రదాతా. (లెక్కలేనన్ని మనస్సులోని కోరికలను తీర్చుటయే అను ఫలమును ఇచ్చువాడు).

191. <u>**అగణిత మహామంగళ గుణః**</u> : అసంఖ్యాతా పరిచ్ఛేద్య కల్యాణ గుణ విశిష్టః. (అపరిచ్ఛేద్యుడగుట వలన లెక్కలేనన్ని కల్యాణగుణములు కలిగియుండుటచే విశిష్టుడైనవాడు).

192. <u>**అగణ్యుడు**</u> :

1. గణింప శక్యము కానివాడు.

2. అనుమానము, ప్రత్యక్షము మొదలగు అష్ట ప్రమాణములచేత ప్రమాణింప శక్యము కానివాడు.

193. <u>**అగమ్యం**</u> :

1. నగంతుం అర్హతి. (పొంద శక్యము కానిది).

2. జ్ఞాతుం అశక్యం (తెలియరానిది. ఎంత జ్ఞానమున్నను యదార్థముగా ఇటువంటి వాడని తెలియరానివాడు).

194. <u>**అగమ్య గోచరము**</u> : పొంద శక్యము కానిది; తెలియ శక్యము కానిది; కానరానిది. (అజ్ఞానులకు - బ్రహ్మజ్ఞానము లేనివారికి - పొంద శక్యము కానిది; తెలియబడనిది; కానరానిది).

195. <u>**అగర్భ ప్రాణాయామము**</u> : ప్రణవోచ్చారణం వినా క్రియమాణః ప్రాణాయామో అగర్భః - ('ఓం' అను ప్రణవమును ఉచ్చరించక చేయు ప్రాణాయామము).

196. <u>**అగుణః**</u> :

1. నిర్గుణః ; గుణత్రయరహితః. (గుణములు - సత్వ, రజస్తమోగుణములు మూడు లేనివాడు).

2. సత్వాది గుణమూలకరాగద్వేష భయ రహితః. (సత్వము, రజస్సు, తమస్సు అను మూడు గుణములు కారణముగా గల రాగ ద్వేష భయములు లేనివాడు).

3. హేయగుణరహితః (నిందింప తగిన గుణములు లేనివాడు).

4. సత్వాది ప్రకృతి గుణరహితః ; ప్రాకృతగుణ రహితః. (సత్వగుణము, రజోగుణము, తమోగుణము అను ప్రకృతి గుణములు లేనివాడు. ప్రకృతిగుణములు అనగా ప్రకృతికి సంబంధించిన గుణములు).

5. గుణాతీతః = (త్రిగుణములకు అతీతుడైనవాడు, త్రిగుణములకు మించినవాడు - త్రిగుణములవశములో నుండక స్వతంత్రముగా నుండువాడు - గుణములతో కలిసియుండుటచేత ఆకారము - రూపము - వాటి దోషములు కలుగును. త్రిగుణములు లేకుండుటచేత భగవంతుడు నిరాకారుడు).

6. "నిర్గుణుండైన పరమేశ్వరుండు గలుగుచు, లేకుండుచు త్రిగుణంబులతోడం గూడిన తనమాయ చేత నింతయు సృజియించి గుణవంతుని చందంబున నిజమాయా విలసితంబులయిన గుణంబులలో ప్రవేశించి విజ్ఞాన విజృంభితుండై వెలుంగు," "క" అగుణుండగు పరమేశుడు I జగములకల్పించు కొఱకు జతురత మాయా I సగుణుండగు; గావున హరిభగ వంతుడనగ బరిగె భవ్య చరిత్రా I II " (శ్రీమదాంధ్ర మహాభాగవతము -2 - 6 - 99).

www.akshamala.org

7. త్రిగుణములలోను కలియక పరమాత్మ కేవలుడుగ నున్నపుడు - స్వస్వరూపములో నున్నపుడు - అగోచరుడు, కనబడడు. అట్టివానిని ఎట్లు చూడగలమనగా : - "ఆ". అన్నమవనియందు, నమృతంబు గోవుల I యందు, వహ్ని సమిధలందు నమర I యోగవశత బొందు యోజను బుద్ధిచే I నగుణ నిన్నుగాంతు రాత్మవిదులు II- ( శ్రీమదాంధ్ర మహాభాగవతము -8 - 6 - 166). (జీవరాసులకు ఆహారమైన అన్నము మట్టిరూపములో ఉన్న భూమిలోనున్నది. ఈ మట్టియే జలము, సూర్యకాంతి, వాయువు యొక్క యోగము - కూడిక - వలన సస్యముగా మారును. ఆ ప్రకారమే గడ్డి తిని, నీరు త్రాగు ఆవులలో పాలుగా మారును. కట్టెలలో అగ్ని ఆ ప్రకారముగానే ఉన్నది. ఇట్లు ఈ అన్నము, పాలు, అగ్ని పైకి కనబడక పోయినను అవి లోనున్నట్లు - భూమిలోను, ఆవులోను, కట్టెలలోను ఉన్నట్లు - నిర్గుణుడై, ఆకారము లేకపోవుట వలన సాధారణుల కంటికి కనబడని పరమాత్మను ఆత్మతత్వమును తెలిసినవారు నిన్ను అన్నివస్తువులలోను ఉన్న వానినిగా చూచెదరు).

197. <u>అగుణాశ్రయః</u> : ప్రకృతి గుణాతీతః. (ప్రకృతి గుణములైన సత్వరజస్తమములకు మించియుండువాడు - వాటికి లోబడనివాడు - ప్రకృతి గుణములకు ఆశ్రయుడు కానివాడు ; ప్రకృతి గుణముల నాశ్రయించనివాడు).

198. <u>అగోచరః</u> :

1. చక్షుర్విషయతాం అప్రాప్తః. (కళ్ళకు విషయము కానిది ; కానరానిది).

2. వాఙ్మనోతీత తుర్యతయా అగోచరం. ( వాక్కునకు, మనసునకు మించి, అతీతుడై యుండుటవలన అగోచరుడు).

3. వాణీమనోదృష్టి పదాద్యగోచరః. (వాక్కునకు, కంటికిని, మనస్సునకును అందనివాడు).

4. "యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ" ( తైత్తిరీయోపనిషత్ ) (మనోవాక్కులు అతనిని పొందబోయి విఫలమై మఱలి వచ్చినవి).

5. అగోచరత్వం అవ్యక్తత్వాత్. (అవ్యక్తమగుటవలన-కానరానిది యగుటవలన అగోచరత్వము-గోచరముగాకుండుట).

6. ఇంద్రియములకు తెలియనిది ; స్పష్టముకానిది ; కనబడనిది.

7. " చిత్తాదివర్తనంబుల గానందగిన గుణంబులకు సాక్షియై యొరుల కెఱుంగరామి

నగోచరుండవయ్యును " ( శ్రీమదాంధ్ర మహాభాగవతము - 10 - పూ.భా. 684).

8. " - - - - యోగమా I ర్గ నిరత చిత్తులున్ వెదకి కానగలేని మహానుభావునిన్ II "క" మానసమున నివిపిరిత I ధ్యానాస్పదు డైనవాని, దత్వజ్ఞులకున్ గాననగువాని భక్తజ I నానంద కరైక మూర్తి నలరినవానిన్ II". ( శ్రీమదాంధ్ర మహాభాగవతము -3-15 - 542, 543).

9. "క" పొలువగు సకలవిలక్షణ Iములు గల యాధ్యాంతశూన్యమును, నిత్యమునై I లతి సూక్ష్మమై, మనోవా Iక్కులకుం దలపోయగా నగోచరుడగుచున్ II ". ( శ్రీమదాంధ్ర మహాభాగవతము - 2 - 10 - 272).

10. " తే. గీ " శ్రుతులు దమలోన వివరించి చూచి పుండ I రీకలోచను నుత్తమ శ్లోక చరితు I నమరగణ వంద్య మాన పాదాబ్జయుగళు I వెదకి కనుగొన లేవండ్రు విమలమతులు II . "క". ఆదివిజాధీశుడు, మహా I దాదులు, దిక్పతులు బంకజాననుడున్, గౌ I రీ దయితుడు గనజాలని I శ్రీదేవుని పద యుగంబు జింతింతు మదిన్ II". ( శ్రీమదాంధ్ర మహాభాగవతము - 3 - 6 - 224, 225, 227).

11. తరలము - వినుడు నేను, మహేంద్రు, డప్పతి, వీతి హోత్రుడు రాక్షసుంI డనిలు, డర్కుడు, చంద్రుడున్, గమలా సనుండు, మరుద్గణం I బును, మహేశుడు, రుద్రవర్గము, భూరిసం యమి సిద్ధులున్ I మొనసి కన్గొనజాల రెవ్వని మూర్తి విశ్రుతకీర్తిమై II. ( శ్రీమదాంధ్ర మహాభాగవతము - 6 - 170)

12. "క". ఏన్నడు దెలియగనేరరు I పన్నగపతి శాయి తత్వ భావము మేనం I గన్నుల వేల్పును, వెలువల I జన్నమరిన వేల్పు, ముదుక చదువుల వేల్పు". (శ్రీమదాంధ్ర మహాభాగవతము - 6-177)

13. "మ" అరవిందాక్ష I భవత్స్వరూపమిల బ్రత్యక్షంబునం గాననెI వ్వరికిం బోలదు, శాస్త్ర గోచరుడవై వర్తింతువు- - - - II " ( శ్రీమదాంధ్ర మహాభాగవతము - 10 - ఉ.భా. - 1219).

14. " త్రిభిర్గుణ మయైర్భావై రైభిః సర్వ మిదం జగత్ I మోహితం నాభిజానాతి మామేభ్యః పరమ వ్యయం II". ( శ్రీమద్భగవద్గీత - 7 - 13). పై శ్లోకమునకు వ్యాఖ్యానము : - " రాగ ద్వేష ప్రమాదాది ప్రకారైర్గుణజన్మభిః I పదార్థై ర్మోహితం సర్వం ప్రాణిమాత్ర మిదం కిలI ఏభ్యో గుణమయే భ్యో మాం సర్వాధిష్ఠాన మీశ్వరం I సమస్త విక్రియాశూన్యం - - - I నజానాతి II". ( గీతాభావప్రకాశము - 70 to 73). (త్రిగుణముల వలన కలుగు రాగ ద్వేషములు మొదలగు వాటి చేత మోహము చెందిన ఈ ప్రాణులందఱు అన్నింటికి అధిష్ఠానమైనట్టి పరబ్రహ్మ అయిన నన్ను తెలియ లేరు).

15. "సీ" - - - జీవ వ్రజమునకా శివు తోడి సంగంబు గడు దుర్లభంబీజగంబునందు; I జర్చింప నమ్మేటి సన్మునీంద్రు లకును సంచిత ధ్యాన గోచరుడు గాని I పుడమి బ్రత్యక్షమున గానబడడు;"( శ్రీమదాంధ్ర మహాభాగవతము-4- 24-685).

16. "త ఏవ జానంతుకిం బహుక్త్యా నమే ప్రభో I మనోవపుషో, వాచో వైభవం తవ గోచరం I కించిత్తు వయం జానీమ ఇతి స్థితాస్తే నవహ సన్నివ ఆహ జానంత ఇతి.నతు మే మన ఆదీనాం తవ వైభవం విషయః ఇతి." ( కొందఱు నాకు భగవంతుని తత్వము పూర్తిగా తెలుసునను కొనెదరు. తెలిసిన తెలియవచ్చును. కాని అట్లుచెప్పుట వాస్తవము కాదు. అని వారిని అపహసించుకొనుటకు భగవంతుని వైభవము (తత్వము) నాకు మట్టుకు మనసులో నూహించుటకుగాని, వాక్కుచే చెప్పుటకు గాని, శరీరముచే అనుభవించుటకు గాని అలవి కాదు. అని చెప్పబడినది. అనగా, ఎవరికిని భగవత్తత్వము తెలియనిదే. తెలుసు ననుట అబద్ధము - అందుచేత భగవంతుడు

అగోచరుడు).

17. "ఆశ్చర్య వత్పస్యతి కశ్చిదేన మాశ్చర్య వద్వదతి తథైవ చాన్య ః | ఆశ్చర్య వచ్చైవ మన్యత్ శ్రుణోతి, శ్రుత్వాప్యేనం వేదన చైవ కశ్చిత్ II". (శ్రీమద్భగవద్గీత - 2 - 29). (ఎంత మంది మహానుభావులున్నను, వారిలో ఏ ఒక్కరో భగవంతుని చూడగలుగుదురు. కాని ఆ చూచినవానికి దాని సంగతి బోధపడక ఆశ్చర్యపడును - అట్లు చూచినవాడు ఏ ఒక్కనికో తాను చూచిన విషయం చెప్పును, కాని అది తనకే స్పష్టముగా తెలియనందున ఆ విన్నవాడు కూడ దానిని ఆశ్చర్యముతోనే వినును, వినిన దానిని ఇంకో ఒకనికితో చెప్పును. అట్లు చెప్పిన దానిని ఇంకొకడెవడో ఆశ్చర్యముగానే వినును - ఎందుచేతనంటే ఆ మొదట చూచినవానికి యథార్ధముగా భగవత్తత్వము తెలియలేదు, అట్టి వాడు చెప్పినను అది వినువాడుకూడా యథార్ధముగా తెలియలేడు - అనగా, లోకములో అందఱు భగవత్సాక్షాత్కారము కొఱకు ప్రయత్నించలేరు - ప్రయత్నించిన కొంతమందిలో ఏ ఒక్కరో భగవంతుని చూడగలుగుదురు - అట్లు చూచినవాడు భగవంతుని స్వస్వరూపము - భగవత్తత్వము తెలుసుకొనలేక ఆశ్చర్యపడును -అట్టివాడు ఏ ఒక్కరికో తాను ఆశ్చర్యముతోచూచిన దానిని చెప్పును. అట్లే ఆ చెప్పినదానిని ఇంకొకడు ఆశ్చర్యముతో వినును - అతనికికూడా స్పష్టముగా తెలియనందున. అందుచేత ఎంతటి మహానుభావులకైనను పరబ్రహ్మ అగోచరుడు - రూపము లేనివాడు కనుక).

199. <u>అగోత్రం</u> :

1. కుల రహితం ( కులము లేనివాడు).

2. కులగోత్రవివర్జితత్వాత్ - ( కుల గోత్రములు లేనందువల్ల అగోత్రము).

3. అనామకం - ( పేరు లేనిది).

4. గోత్రం అన్వయం మూల మిత్యనర్ధాంతరం, తద్రహితం అగోత్రం; అనన్వయం ఇత్యర్ధ ః, నహి తస్య మూలమస్తి యేనాన్వితం స్యాత్. ( గోత్రమనగా అన్వయము, మూలము, అది లేనివాడు; కారణము, జన్మ లేనివాడు).

200. <u>అగ్నిః</u> :

1. అంగతి, ఊర్ధ్వంగచ్ఛతి ఇతి అగ్ని ః. (మీదకు వెళ్ళునది - ' మంట ' మీదకి జ్వాలగా వెళ్ళును).

2. అగ్రం నయతీతి అగ్ని ః. ( ముందుకు తీసుకొని వెళ్ళునది; అగ్రమును - అన్నింటికి తుదియగు ముక్తిని - పొందించునది).

3. అంగయతి గమయతి అగ్రం, కర్మణః ఫలం ప్రాపయతి). ( అగ్రమును, కొసను పొందించువాడు - కర్మ ఫలమును పొందించువాడు).

4. అభితో అగతీతి వా అగ్ని ః. (అంతటను పొందించువాడు ; సర్వ వ్యాపి).

5. అగ్నిరన్నాదః - ( మనము దేనిని తినినను అది అంతా అన్నమే . అగ్ని అన్నమును తినును - సర్వ భక్షకుడు - దానిలో ఏమి వేసినను హుతమై పోవును).

6. జీవః (జీవుడు. " అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహ మాశ్రితః I ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధం II". ( శ్రీమద్భగవద్గీత - 15 - 14). (ప్రాణుల దేహములో వైశ్వానరుడను పేరు గల జఠరాగ్నినై వారు తిను నాలుగు విధములయిన అన్నమును పచనము చేయుదును - వండినట్లు చేసి వారి శరీరములో జీర్ణమై పోవునట్లు చేయుదును అని శ్రీకృష్ణ భగవానుని వచనము-" అహమగ్ని ర్వైశ్వానరో - - - యేనేద మన్నం పచ్యతే - " (బృహదారణ్యకోపనిషత్).

7. "యదుష్ణం తత్తేజః" - (అగ్ని వలన కలుగు ఉష్ణమే - వేడిమియే - తేజస్సు). (Energy).

8. భగవంతుడే అగ్నిరూపుడు. ("అహమగ్ని రహం హుతం" (శ్రీమద్భగవద్గీత - 9 - 16). (అగ్నిని నేనే, ఆ అగ్నిలో హోమము చేయబడినది - హుతమైనది - నేనే. అన్నీ భగవంతుని రూపములే కనుక - అగ్నిలో హోమము చేసినదానిని అగ్ని తినును - భస్మము చేయును - భగవంతుని గుఱించి బ్రహ్మ సూత్రాలలో "అత్తా చరాచర గ్రహణాత్" (చరాచరములన్నింటిని తినువాడు) అని చెప్పబడి యున్నది. ఒక జీవి ఇంకొక జీవికి అహారము కనుక తినునటువంటి జీవునిలో అంతరాత్మ - జీవాత్మ - గాఉండి, ఇంకొక జీవుని తినుచున్నాడు).

9. భగవంతుడగ్నిరూపుడని అతని విశ్వరూపమును చూచి అర్జునుడు ఇట్లు వర్ణించెను :- "వాయుర్యమోగ్నిర్వరుణ శ్శశాంకః" (శ్రీమద్భగవద్గీత - 11 - 38). అందుచేతనే 'అగ్ని సాక్షిగా' అని భగవంతుని సాక్షిగా అనుటకు బదులుగా చెప్పుట వాడుకలో నున్నది).

10. "వాయోరగ్నిః, అగ్నే రూపః" (పంచ భూతములు సృష్టిక్రమములో ఎట్లు పుట్టినవో చెప్పినపుడు - 'వాయువు నుండి అగ్ని పుట్టనదని, అగ్ని నుండి జలము పుట్టినది' అని చెప్పబడినది).

11. "పవనుండు నభో బలంబున రూపతన్మాత్రంబు వలన లోకలోచనంబైన తేజంబు నుత్పాదించె. తేజంబు కాలమాయాంశ యోగంబున నుత్తమశ్లోకుని విలోకనంబున బవమాన యుక్తంబగుచు రసతన్మాత్రంబువలన నంబువులం బుట్టించె II" (శ్రీమదాంధ్ర మహాభాగవతము - 3 - 5 - 202).

12. "అగ్నిః సమస్త దేవానాం ముఖం ప్రాణ్యన్న పాచకః" (గీతాభావ ప్రకాశము - 11 - 161). (సమస్త దేవతలకు అగ్ని నోరువంటిది. దేవతల గుఱించి హోమము చేయబడిన వస్తువును అగ్నిలో వేయగా అగ్ని ద్వారా దానిని భుజింతురు).

13. "ఆకాశము యొక్క విస్తీర్ణమే వాయువు. ఆ వాయువు చుట్టి మధించగా అగ్ని. ఆ అగ్ని యొక్క ఉరుమే జలము". (బ్రహ్మ విద్యా సుధావర్ణము - 1).

14. "ఆకాశమే అగ్ని సంయోగాన బుద్ధి ఆయెను". (బ్రహ్మ విద్యా సుధా వర్ణము - 1).

15. "నాగ్నిస్తృప్యతి కాష్ఠానాం" అగ్నిలో ఎన్ని సమిధలు వేసినను 'చాలును' అని అనది, తృప్తి చెందదు, ఇంకను మండుచునే యుండును. అందుచేతనే అగ్ని 'అనలం' (న + అలం = చాలదు) అని చెప్పబడుచున్నది).

16. "అగ్ని దేవునకు దక్షపుత్రి యైన స్వాహా దేవి యైన భార్య యందు హుతభోజనులగు పావకుడును, పవమానుండును, శుచియు నను ముప్వురు కొడుకులు గలిగిరి. వారి వలనం బంచ చత్వారింశ త్సంఖ్యలు గల (నలభై అయిదు) యగ్ను లు త్పన్నంబులయ్యె. ఇట్లు పితృ పితామహ యుక్తంబుగా నేకోనపంచాశత్సంఖ్యలు గల యగ్నులు - - ) (శ్రీమదాంధ్ర మహాభాగవతము - 4 - 1 - 34)..

201. <u>అగ్ని కళలు</u> : అగ్నికళలు పది :- "ధూమ్రార్చి, రుష్మా, జ్వలినీ, జ్వాలినీ, విస్ఫులింగనీ, సుశ్రీ, సురూపా, కపిలా, హవ్య, కవ్య వహే దశా"

202. <u>అగ్నిగుణములు</u> :

1. శబ్ద స్పర్శ రూపాణి అగ్ని గుణాః. (శబ్ద స్పర్శ రూపములు అగ్ని గుణములు).

2. "ఆకాశా ద్వాయుః వాయోరగ్నిః" ఆకాశములోనుండి వాయువు పుట్టినది, వాయువు లోనుండి అగ్ని పుట్టినది. ఆకాశము యొక్క గుణము శబ్దము, వాయువు యొక్క గుణము స్పర్శ, అగ్నియొక్క గుణము రూపము - అకాశములోనుండి వాయువుపుట్టినది కనుక వాయువునకు తన

అసాధారణ గుణమైన స్పర్శయే గాక, అకాశముయొక్క గుణము శబ్దము కూడ వచ్చినది. ఆ ప్రకారమే వాయువులోనుండి అగ్ని పుట్టినది. కనుక దానికి దాని యసాధారణగుణమైన రూపమే కాక వాయువు తాలూకు రెండు గుణములైన శబ్ద స్పర్శములు కూడ కలిగినవి - తండ్రి గుణములు కొడుకునకు వచ్చినట్లు. అందుచేత అగ్నికి మొత్తము మీద శబ్ద స్పర్శ రూపములను మూడు గుణములు కలిగినవి.

3. " భూతాదియైన తామసాహంకారంబు వలన నభంబు గలిగె. నభంబునకు సూక్ష్మరూపంబు భూతదృశ్యంబునకు బోధకంబైన శబ్దంబు గుణంబగు. నభము వలన వాయువుగలిగె. వాయువునకు బరాన్యవయంబున శబ్దంబు, స్పర్శంబు నను రెండు గుణములు గలిగియుండు ---- వాయువు వలన రూప, స్పర్శ, శబ్దంబులనియెడు గుణంబులు మూటి తోడ దేజంబు అగ్ని గలిగె ----". (శ్రీమదాంధ్ర మహాభాగవతము - 2 - 5 - 86).

4. అగ్నియొక్క నిజాంశమే చక్షుస్సాయెను, పృధివిని గూడగా ఘ్రాణమాయెను, అప్పునం గూడగా రసమాయెను, వాయువును గూడి త్వక్కాయెను, అకాశాన గూడి శ్రోత్రమాయెను. ఇవి అగ్ని తత్వ భేధాలు." (బ్రహ్మవిద్యా సుధార్ణవము - 1).

5. " క్షుదా తృష్ణ స్తదా నిద్రా చాలస్యం స్త్రీ సంగమః I అగ్నేః పంచ గుణాః ప్రోక్తా స్వమాంశాః పరి కీర్తితాః II" ( క్షుత్తు, తృష్ణ, ఆలస్యము, నిద్ర, మైధునము - స్త్రీ సంగమము - అను అయిదు అగ్ని వంశములు - గుణములు - అనగా, ఈ అయిదు గుణములు కలుగుటకు అగ్ని కారణము).

203. <u>అగ్నిత్రయము</u> :

1. గార్హపత్యము, ఆవహనీయము, దక్షిణాగ్ని అని అగ్నులు మూడు.

2. త్రేతాగ్నులు.

3. దేహమందు అగ్ని మూడు స్తానములందున్నది; - జ్ఞానాగ్ని, దర్శనాగ్ని, కోష్ఠాగ్ని. జ్ఞానాగ్ని స్తానము మనస్సు, దర్శనాగ్ని స్తానము ఇంద్రియములు, కోష్ఠాగ్ని స్తానము దహరాకాశము - హృదయమందు దక్షిణాగ్ని, ఉదరమందు గార్హపత్యము, ముఖమందు ఆవహనీయము.

4. - నాభే రూర్ధ్వం హృదయా దధిస్తాత్ ఆమాశయ మాచక్షతే I తద్గతం సౌరం తేజః పిత్తమిత్యా చక్షతే II (శరీరములో నాభికి పై భాగమున హృదయమునకు దిగువను ఆమాశయమున్నది - ఆమాశయమనగా తినిన పదార్థము పక్వము కాకుండా - పచనము కాకుండా నుండు స్థలము. ఇందులో సూర్యతేజస్సు - అగ్ని - కలదు. దీనిసే పిత్తం - పైత్యరసం - అని అందురు.)

204. <u>అగ్నిజిహ్వాః</u> :

1. దేవతాః - అగ్నిః జిహ్వాః యేషాంతే. (అగ్నియనే జిహ్వద్వారా హోమము చేయబడిన హవిస్సును తినువారు - దేవతలు).

2. కరాళీ, ధూమినీ, స్వేతా, లోహితా, నీల లోహితా Iసువర్ణా పద్మరాగాచ జిహ్వాః సప్త విభావసోః II (అగ్నికి ఏడు జిహ్వలు - కరాళీ, ధూమినీ, స్వేతా, లోహితా, నీలలోహితా, సువర్ణా, పద్మరాగము అనునవి).

205. <u>అగ్నిమండలము</u> : మూలాధార, స్వాధిష్ఠానములు - మూలాధార చక్రము, స్వాధీనష్ఠాము - శరీరమునందు ఉష్ణమును కలిగించు స్థానములు, నాడుల సమూహస్థానము - ఈ అగ్ని వలన కలిగిన ఉష్ణమే చైతన్య శక్తిగా మారి శరీరమంతటికీ వ్యాపించి జీవ వంతముగా చేయును.(Heat converted into Energy).

206. <u>అగ్నిముఖులు</u> : అగ్నిముఖాః పైదేవాః; అగ్నిర్ముఖే అగ్రే యేషాం యేషాంతే.

1. (అగ్ని ముఖముగా గలవారు - అగ్ని ద్వారా హోమము చేసినదానిని తినువారు - దేవతలు, బ్రాహ్మణులు. అగ్ని ప్రధాన దేవతగా గలవారు బ్రాహ్మణులు).

www.akshamala.org

2. దేవతలు ; బ్రాహ్మణులు ఇ॰

207. <u>అగ్నిహోత్రము</u> :

1. అగ్నయే హూయతే అత్ర, అగ్నయే హోత్రం హోమో అస్మిన్ కర్మణి ఇతి అగ్ని హోత్రం. ఇతి హోమ కర్మ నామ. (అగ్ని కొఱకు చేయు హోమము; హోమ కర్మ).

2. అగ్నయః పంచేద్రియ లక్షణాః పంచాగ్నయః తేషు హోత్రం హోమః తద్విషయానుభవరూపః. (అగ్నులు అయిదు - పంచేంద్రియ లక్షణములు గలపి - వాటిలో హోమము చేయు కర్మ ).

208. <u>అగ్నిహోత్రుడు</u> : అగ్ని హోత్రము కలవాడు; ప్రాతః కాలమందు సాయంకాలమందు అగ్నిహోత్రము చేయువాడు.

209. <u>అగ్న్యంశాః</u>

1. క్షుధా తృష్ణ స్తథా నిద్రా చాలస్యం చేతి సంగమః I అగ్నేః పంచ గుణాః ప్రోక్తాస్తామంశాః ప్రకీర్తితాః II. ( క్షుత్తు, తృష్ణ, ఆలస్యము, మోహము, మైధునము - ఈ అయిదు గుణములు అగ్ని అంశలు).

2. "క్షుత్తృష్ణాలస్య మోహ మైధునాన్యగ్నేః అంశాః " (శారీరకోపనిషత్).

210. <u>అగ్ర్యం</u> :

1. అనాదిం ( ఆది లేనటువంటిది, జన్మ లేనటువంటిది).

2. అగ్రేభవం అగ్ర్యం, సర్వస్మాత్ ప్రపంచాత్ పురతో విద్యమాన మిత్యర్థః. (మొదట పుట్టినది; అఖిల ప్రపంచము కంటె ముందు నుండి ఉన్నది).

211. <u>అగ్ర జన్ముడు</u> +

1. లొకములకు ముందు పుట్టినవాడు - " ఆత్నే దేవం అగ్ర అసీత్ " (అగ్రే = మొదట, సృష్టికి ముందు - ఇదం = ఈ ప్రపంచము అంతయు ఒక్క ఆత్మగానే ఉండెను).

2. (చతుర్వర్ణములలో మొదటి వర్ణమున పుట్టినవాడు). వర్ణేషు మధ్యే అగ్ర జాతత్వాత్ -

3. అగ్రాత్ ప్రధానాం గాత్ ముఖాత్ జాతత్వాత్- (భగవంతుని యొక్క ముఖ్యమైన అంగమైన ముఖమునుండి పుట్టినవాడు).

4. "బ్రాహ్మణో అస్య ముఖమా సీత్" తస్మాత్ త్రివృత్ స్తోమాణాం ముఖ్యం. ( ఈ బ్రహ్మ యొక్క ముఖమునుండి పుట్టినవాడు బ్రాహ్మణుడు. అందుచేత ముఖ్యుడు).

212. <u>అగ్రజాతి లక్షణములు</u> : బ్రహ్మ నుండి మొదట పుట్టిన జాతి లక్షణములు : - "క" ధమమును, సౌచము, తపమును, శమమును, మార్ధవము, గృపయు సత్యజ్ఞాన I క్షమలును, హరిభక్తియు,హాIర్షమునిజలక్షణములగ్ర జాతికి నధిపా II".(శ్రీమదాంధ్రమహాభాగవతము- ).

213. <u>అగ్రసరం</u> =

1. పూర్వమేవసిద్ధం (పూర్వమునుండు ఉన్నది, సృష్టికి మొదటనే ఉన్నది)

2. అగ్రేసరం, సృష్టేః పూర్వభావినం, సూక్ష్మచిదాచిద్వి శిష్ట త్వేన కారణతయావస్థితః. (సృష్టికి పూర్వమున్నది - సూక్ష్మచిదచిత్ విశేషములతో కారణరూపముగా నుండునది).

214. <u>అగ్రాహ్యం</u> =

1. కర్మేంద్రియా గోచరం, వాక్ హస్తాది కర్మేంద్రియా గోచరం. (కర్మేంద్రియములకు గోచరము కానిది, వాక్కుచే చెప్పడానికి శక్యము కానిది, చేతులతో పట్టుకొనుటకు వీలు కానిది).

2. "కర్మేంద్రియైః అగ్రాహ్యం, కర్మేంద్రియైః నగృహ్యతే ఇతి అగ్రాహ్యం."(శ్రీ శంకరః). (కర్మేంద్రియములచే గ్రహించుటకు వీలుకానివాడు).

3. కరణైః అగ్రాహ్యం. ( ఇంద్రియముల చేత గ్రహించుటకు వీలుకానిది).

4. కర్మేద్రియా విషయం. (కర్మేంద్రియములకు విషయము కానివాడు).



www.akshamala.org

5. అనుమానా గోచరం. (అనుమానప్రమాణము ద్వారా గ్రహించుటకు - తెలుసుకొనుటకు వీలు కానివాడు).

6. అదృశ్యం = (కనబడనివాడు).

7. గ్రాహ్యేభ్యో అహంకారాదిభ్యో వ్యతిరిక్తం. (గ్రహించతగు అహంకారము మొదలగు వాటికి వ్యతిరేకమైనవాడు, వేరైనవాడు).

8. " ముక్తిం వినా తద్రూప విషయక గ్రహణ వ్యవహారయోః అభావాత్ అవ్యవహార్యం, అగ్రాహ్య మిత్యుచ్యతే I" (శ్రీ కూరనారాయణః). (ముక్తిని పొంది పరమాత్మతో ఐక్యమైననే తప్ప ఇతర రీతుల అతని రూపమును తెలుసుకొనుట మొదలగు వ్యాపారము లేనందున అవ్యవహార్యము, అగ్రాహ్యము అని చెప్పబడినది).

9. "యతో వాచో నివర్తింతే అప్రాప్య మనసా సహ - ఇతి శ్రుతేః " (తైత్తిరీయోపనిషత్) . ( మనస్సు, వాక్కు ఇతనిని తెలుసుకొనలేక తిరిగి వచ్చినవి).

215. <u>అగ్రే</u> =

1. సృష్టేః పూర్వం ( మొదట, పూర్వము, సృష్టికి పూర్వము).

2. ప్రాగుత్పత్తేః బ్రహ్మ సృష్టేః ప్రాక్. ( సృష్టికి పూర్వము, బ్రహ్మ సృష్టికి ముందు).

3. జగతః సృష్టేః ప్రాక్. ( జగత్ సృష్టికి ముందు).

4. సృష్టేః పూర్వ మిత్యర్థః, అనంతరం సృష్టేః వక్ష్య మాణత్వాత్. (సృష్టికి పూర్వమని యర్థము - తరువాత సృష్టి చెప్పబడినది కనుక దానికి ముందు అనగా సృష్టికి ముందు).

5. " ఆత్మావా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ ". (ఐతరీయోపనిషత్). (అగ్రే అనగా మొదట, సృష్టికి ముందు అనేక రూపములతో అనేక నామములతో ఇప్పుడు కనబడు ఈ ప్రపంచము అంతా ఒకటే అయిన ఆత్మగా ఉండెను).

6. ప్రలయావస్థాయాం. ( ప్రళయకాలమందు సమస్త వస్తువులు వాటి వాటి కారణ వస్తువులలో లయమై పోయి, నామరూపములు లేకుండ అయిపోయిన సమయము).

216. <u>అగ్ర్యా బుద్ధ్యా</u> = అగ్రమే వాగ్ర్యం, తయా ఏకాగ్రతయా సంస్కృతయా బుద్ధ్యా. ( సంస్కారము పొందుట చేత ఒకే లక్ష్యము గల బుద్ధి).

217. <u>అఘము</u> =

1. నిషిద్ధాచరణం అఘం; అపరాధం. (శాస్త్రముచే నిషేధించబడిన దానిని చేయుట; పాపము; తప్పు పని).

2. దుఃఖం ద్రోహం. ( దుఃఖము, ద్రోహము).

218. <u>అఘజీవులు</u> = పాపాత్ములు.

219. <u>అఘ మర్షణము</u> =

1. అఘాని మర్షయతి, వినాశయంతి ఇత్యఘ మర్షణః. ( సమస్త పాపములను పోగొట్టునది).

2. అఘనాశకం ( పాపములను నశింప చేయునది).

220. <u>అఘాయుః</u>

1." అఘం పాపం ఆయుః జీవనం యస్య సః అఘాయుః , పాపజీవనః " ( శ్రీ శంకరః). " అఘం పాపరూపం ఆయుః యస్య సః" ( శ్రీధరీయ వ్యాఖ్యా). (అఘనము అనగా పాపము; ఆయుః అనగా జీవనము - పాపరూపమైన జీవనము చేయువాడు, పాపములు చేయుచు జీవించువాడు).

2. అఘారంభాయైవ యస్య ఆయుః, అఘ పరిణితం, వోభయరూపం వా సో అఘాయుః. ( పాపము చేయుటకే ఎవడు జీవించునో, ఎవడు చేసినవన్నియు పాపములుగా పరిణమించునో వాడు అఘాయువు).

www.akshamala.org

3. " పాప జీవనః " (నీలకంఠవ్యాఖ్యా). ( పాపము చేయుచు జీవించువాడు).

4. అఘం వ్యర్థమేవ జీవతి ఇతి. ( వ్యర్థముగా జీవించువాడు, జీవించియుండటలో ప్రయోజనము లేనివాడు).

5. ఈశ్వరేణ వేదయజ్ఞ పూర్వకం జగచ్చక్రం ప్రవర్తితం| యః కర్మణి అధికృతస్సన్ న అనువర్తయతి స అఘాయుః. ( శ్రీ శంకరః). ( భగవంతుని చేత వేదములో చెప్పిన ప్రకారము యజ్ఞముల ద్వారా నడిపించబడిన జగచ్చక్రమును ఎవడు కర్మలు చేయుచు అనుసరించడో వాడు అఘాయువు).

6. " ఇహ సాధనే వర్తమానో యః కర్మయోగాధికారీ, జ్ఞానయోగాధికారీవా, నాను వర్తయతి, నప్రవర్తయతి యజ్ఞ శిష్టేన దేహ ధారణ మకుర్యన్, సః అఘాయుర్భవతి " ( శ్రీ రామానుజః). (కర్మయోగాధికారిగాని, జ్ఞానయోగాధికారిగాని, తను యోగసాధనచేయుచు, యజ్ఞము చేయుచు దేవతలకు సమర్పించిన దానిలో మిగిలిన దానితో దేహమును పోషించుకొనుచు ఎవడు ప్రవర్తింపడో - దేవతలకు నివేదన చేసి, మిగిలిన దానిని తినక, తనకున్నదంతయు తానే తినునో అట్టివాడు అఘాయువు).

7. " యో జగచ్చక్రం న అనువర్తయతి, సః తద్వినాశకత్వాత్ అఘాయుః, పాపనిమిత్తమేవ యస్య ఆయుః సః అఘాయుః. ( శ్రీ ఆనందతీర్థ ః) (ఎవడు జగచ్చక్రముననుసరించి చేయడో వాడు దానిని నశింపచేయువాడు గనుక అఘాయువు, పాపజీవి,పాపము చేయుట కొఱకే అతని జీవితము గనుక వాడు అఘాయువు).

8. పైన చెప్పబడిన జగచ్చక్రము శ్రీమద్భగవద్గీతలో ఈ క్రిందవిధముగా చెప్పబడినది:- "అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్న సంభవః । యజ్ఞాత్ భవతి పర్జన్యో యజ్ఞ ః కర్మ సముద్భవః। కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షర సముద్భావం । తస్మాత్సర్వ గతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్టితం । ఏవం ప్రవర్తితం చక్రం నాను ప్రవర్త యతీహయః । అఘాయు రింద్రియా రామో మోఘం పార్థ స జీవతి ॥" ( శ్రీమద్భగవద్గీత - 3 - 14,15,16). పై శ్లోకమునకు వ్యాఖ్యానము : - "న కేవలం విధేర్వక్యాదేవ కర్తవ్యమస్తి తత్ । కర్మ కింతు జగచ్చక్ర ప్రవృత్తే ః కారణాదపి । శుక్ర శోణిత రూపేణ హ్యన్నాత్పరిణ తాత్కిల । శరీరాణి ప్రజాయంతే వృష్టేరన్నస్య జన్మచ । యజ్ఞాద్ధర్మా దీ పూర్వాఖ్యా జ్జాయంతే వృష్టి రర్కతః। అగ్నౌ ప్రాప్తాహుతిః సమ్యగాదిత్య ముపతిష్టతే। ఆదిత్యాజ్జాయ తే వృష్టిర్వృష్టే రన్నం తతః ప్రజాః । సూక్ష్మో ధర్మ ః సయజ్ఞాఖ్య ఋత్విగాదేశ్చ కర్మణః । అపూర్వాఖ్యస్య యజ్ఞస్య విహితం కర్మ కారణం । వేదప్రమాణకం కర్మా పూర్వా పూర్వస్యో త్పాదకం భవేత్ । నతు పాషండ సంసిద్ధం ధర్మో న్యో త్పాదకం భవేత్ । నను పాషండ శాస్త్రోక్తం వైలక్షణ్యం శ్రుతేర్యతః । శ్రుతి ప్రమాణకో ధర్మ నాన్యోస్తీతి శ్రుణూత్తరం । ఆవిర్భావోపి వేదస్య హ్య క్షరాత్పర మాత్మనః । తథా చాపౌరుషేయత్వాత్ నిరస్తాఖిల సంశయః । అర్థే హ్యతీంద్రియే వేదః ప్రమాణం స్వత ఏవసః । నతు ప్రమాద మాయాది దోషవద్రచితం హి తత్ । పాషండ వాక్యం ప్రామాణ్య జనకం స్యాదతీంద్రియే । తస్మాత్సాక్షాత్పర బ్రహ్మ హేతుత్వాత్ సర్వ భాసకం। అవినాశి చ వేదాఖ్యం బ్రహ్మ యజ్ఞే ప్రతిష్ఠితం। అతోహ్యదీంద్రియోం ధర్మో అనుష్టేయో వేద బోధితః।త్యక్త్వాప బోధితం పాషండ బోధితం సర్వథా జనైః ॥ " ఆదౌ సర్వేశ్వరా ద్వేదః కర్మజ్ఞానం తతో భవేత్ । తతో ధర్మ స్తతో (అ)నుష్టానతో వృష్టిస్తతః పరం । అన్నమనాచ్ఛరీ రాణిపునస్తేషాం తథైవ చ । కర్మ ప్రవృత్తి రిత్యేవ మీశ్వరేణ ప్రవర్తితం । జగన్నిర్వాహకం చక్రం మూఢోయో నాను తిష్ఠతి । స పాపజీవితో వ్యర్థమేవ జీవతి కేవలం । యతో(అ)సా వింద్రియైర్భోగే రమతే హి స్వభావతః ।సకర్మాధికృతో భూత్వా(అ)కుర్వ స్కర్మ ప్రయాత్యఘం ॥" (గీతాభావప్రకాశము -3 - 90 to 104). (తినిన అన్నము శుక్ల శోణిత

రూపములుగా మారి శరీరములగుచున్నవి. వర్షములు పడుటవలన సస్యములు పుట్టుచున్నవి - అన్నము పుట్టుచున్నది. యజ్ఞము ద్వారా అగ్నిలో ఆహుతి చేయబడినది సూర్యుని పొందు చున్నది. ఆ సూర్యుని వలన వర్షములు కురియుచున్నవి. ఈ వర్షములవలన సస్యములు, తద్వారా అన్నము కలుగుచున్నవి. ఈ అన్నము పైనచెప్పిన ప్రకారము శరీరములుగా మారుచున్నది. అందుచేత ఋత్విక్కులు మొదలగువారిచేత చేయబడు కర్మ అపూర్వము - అతి సూక్ష్మము. దాని ఫలితము కూడ సూక్ష్మమగుటవలన ఎట్లు పరిణమించునో అనవగాహ్యము. అపూర్వమను యజ్ఞకర్మ వేదములో విధించబడినది. వేదము అపౌరుషేయము - పురుషుడు - (మానవ మాత్రుడు) - చేసినది కాదు. సాక్షాత్తు పరబ్రహ్మ వలన పుట్టినది. అందుచేత వేదము ప్రమాణము. దానిలో చెప్పిన ప్రకారము కర్మ - యజ్ఞకర్మ - చేసినయెడల అందులో చెప్పబడిన ఫలము కలుగును. అందుచేత ఈచెప్పిన ప్రకారము ప్రపంచము చక్రమువలె తిరుగుచున్నది. పరబ్రహ్మ ఈ పరిణామక్రమము అంతటిలోను ఉండి పరిణమించుటకు తానే కారణమై యున్నాడు. ఈ క్రమమును అవగాహన చేసుకొని ఎవడు వేదవిహితకర్మ చేయడో వాడు పాపజీవి, అఘాయువు. అతని జీవితము వ్యర్థము - ప్రపంచ క్రమమునకు పనికిరానిది, తోడ్పడనిది. అందుచేత వాడు వ్యర్థ జీవి - జీవించియుండినను ఏ ఫలితము లేనివాడు).

221. <u>అఘౌఘం</u> = పాపసమూహము ఇ

222. <u>అఘృణః</u> =

1. దయాశూన్యః (దయ లేనివాడు). (పరమాత్మ కొందరికి సుఖమును, కొందరికి దుఃఖమును కలుగచేయుచుండును అని కొందరి అభిప్రాయము - జీవులు వారి వారి కర్మానుసారముగ ఫలరూపమైన కష్ట సుఖముల ననుభవింతురే కాని భగవంతుడు ప్రతి జీవికి సుఖమునుకలుగ చేయడు, కష్టమును కలుగచేయడు). (చూడుము :- నైర్ఘృణ్యము).

223. <u>అచరం</u>:

1. కదలనిది, చెట్టు, కొండ మొదలగునవి.

2. "చరణామన్న మచరాః" (కదిలే వాటికి కదలనివి ఆహారము - కదలనివాటిని కదలునవి తినుచున్నను తప్పించుకొని బతకలేనివి - ఈ సృష్టిలో ఇదియే న్యాయము) :- "చరణంబులుగల ప్రాణులకుం జరణంబులులేని తృణాదులు భక్షణీయంబులగు. సకల దేహి దేహంబులందు జీవుండు గలుగుటం జేసి జీవునికి జీవుండ జీవికయగు" (శ్రీమదాంధ్ర మహాభాగవతము - 1 - 13 - 288).

3. సృష్టి చరాచరములతో నిండి యున్నది.

224. <u>అచలం</u> =

1. గమనాదిక్రియా రహితం; చలన వర్జితః - (కదలుట అను క్రియ లేనిది, చలనము లేనిది; చలింపనిది, స్థిరమైనది).

2. "న స్వరూపాన్న సామర్థ్యాన్న చ జ్ఞానాది కాత్ గుణాత్ చలనం విద్యతే(అ)స్యేత్ అచలః" (శ్రీ శంకరః). (స్వరూపమునుండికాని, సామర్థ్యమునుండికాని, జ్ఞానాది గుణములనుండి కాని చలనము నొందనివాడు - అనగా, సర్వకాలములందు ఒకే రీతిగా నుండువాడు, ప్రపంచమును సృష్టించు శక్తిలోగాని, దానికి కావలసిన సర్వజ్ఞత్వము నుండికాని చలింపనివాడు - ఎల్లపుడు ఈ శక్తులు కలిగి యుండువాడు).

3. కూటస్థాత్ అచలం, యస్మాత్ అచలం తస్మాత్ ధ్రువం, నిత్యం. (కూటస్థము అనగా, త్రికాలములందు ఏవిధమైన మార్పులు లేకుండ ఉండునది. కూటమువలె ఏకాలమందు ఏవిధమైన మార్పులేకుండ ఉండునది. గనుక అచలము, అచలము గనుకనే ధ్రువము - స్థిరము - నిత్యమైనది).

www.akshamala.org

4. "పూర్వరూపా పరిత్యాగీ" (శ్రీధరీయ వ్యాఖ్యా). (మొదట ఉన్న రూపమును వదలనివాడు. ఎప్పుడూ ఒకే రూపముతో ఉండువాడు - అనగా, సృష్టి పూర్వము ఏరూపములో ఉండెనో స్థితికాలమందు ఎన్ని రూపములుగా మారినను, ఎన్ని రూపములలో ఉండినను, ప్రళయ కాలమందైనా ఒకేరీతిగా నుండువాడు).

5. "అపరిణామిత్వేన స్వాసాధారణాకరాత్ నచలతి, నచ్యవతి. ఇత్యచలం, తత ఏవ ధ్రువం, నిత్యం" (శ్రీశంకరః). అహమర్థోహి సుఖీ, దుఃఖీ పరిణామ్యావిర్భావతిరో భావశీలశ్చ|అతః చంచలః.ఆత్మాతు న తథా (చలం=వికారం). (పరిణామము లేకపోవుటచేత- మార్పు లేకపోవుటచేత తనయొక్క అసాధారణాకారము - స్వస్వరూపము - నుండి చలించనిది, తనస్వంత ఆకారమును విడువనిది. అట్లు చలించకుండుటవలన ధ్రువము - స్థిరము - నిత్యము). (అహమని చెప్పుచున్న జీవుడనగు నేను సుఖము ననుభవించు చున్నాను అను పరిణామములను పొందువాడు; అందుచేత చెంచలుడు - వికారములు కలవాడు. ఆత్మ అట్లుకాదు, అవికారుడు, వికారములు లేనివాడు).

6. అధ్యస్తస్య అవిద్యాదేః గుణదోషాభ్యాం గుణదోషవత్వేన స్వ స్వరూపాత్ న చలతి ఇత్య చలం ఇత్యర్థః. (అధ్యస్తమై యున్న అవిద్య మొదలగువాటి యొక్క గుణదోషములచేత తన స్వ స్వరూపము - (ఆత్మ తత్వము) నుండి చలింపడు. అందుచేత అచలము . అనగా, ఆత్మ తత్వమునకు త్రిగుణములతో కలిసియున్నందువలన కలుగు మార్పులేదు - అని అర్థము).

7. స్పందన రహితం = స్పందనము లేనివాడు.

8. నిర్వికల్పక చిద్ధాతుః, విక్రియా వైరల్యాత్. (నిర్వికల్పక చైతన్యము, వికారములు లేనివాడు).

9. " సర్వత్ర గమ చిత్యంచ కూటస్థ మిచలం ధ్రువం ". (శ్రీ మద్భగవద్గీత -12-3). పై శ్లోకమునకు వ్యాఖ్యానము :- "మాయా తత్కార్యరూపే యత్కూటే (అ)ధిష్ఠాన భావతః I తిష్టత్యా ధ్యాసికే నైవ సంబంధే నా వికారి చ I కూటస్థ త్వేన సర్వేషాం దోషాణాం వారణం కృతం I అతో మాయా వికారాణా మధిష్ఠాన తయా(అ)చలం I అత ఏవ ధ్రువం నిత్యం పరిణామ వివర్జితం II" (గీతాభావ ప్రకాశము - 12 - 27 to 29). (మాయ యనదగు నజ్ఞానమును కార్య ప్రపంచముతోపాటుగ మిధ్యా భూతమైనను లోకులకు - సత్యముగా భాసించుటచే కూటము అయినది (అబద్ధము ). అట్టి కూటమున అధ్యాసిక సంబంధమున అధిష్ఠానముగనుండు నది కావున కూటస్థము - అజ్ఞాన తత్కార్యములకు అధిష్ఠానమని యర్థము. ఇది అవికారి కావుననే ఇది అచలం. చలనమనగా వికారము - అది లేనిది అచలము. మాయా వికారములకు అధిష్ఠానమగుటచే అచలము).

10. ఆవిర్భావ తిరోభావములు - కనబడుట, కనబడకుండుట - మొదలగు వికారములు (మార్పులు) లేనందు వలన అచంచలము).

225. <u>అచలప్రతిష్ఠః</u> = అచలతయా ప్రతిష్ఠా అవస్థా యస్య సః,స్వాత్మస్థః - అవిక్రియః. (చలింపని స్థితి గలవాడు; తన ఆత్మయందే యున్న వాడు ; మార్పు చెందని వాడు).

226. <u>అబలా</u> = నవిద్యతే బలం యస్యాః సకాశాత్ అన్యత్ర ఇత్య బలా. ( ప్రకృతిలో తనతో కలసియుండకయే బలముగల వస్తువు లేనిది).

227. <u>అచక్షుః</u> =

1. చక్షుర్విహీనం. ( నేత్రము లేనివాడు).

2. అజ్ఞాని; జ్ఞానేంద్రియ రహితః ( జ్ఞానము లేనివాడు, జ్ఞాననేత్రము లేనివాడు).

3. నిర్వేంద్రియ రహితోపి సర్వ వృత్తి సాక్షీత్యర్థః (ఇంద్రియములు ఏవియు లేకపోయినను ఆయా ఇంద్రియముల ( ప్రాణులయొక్క ఇంద్రియముల) వృత్తిని వ్యాపారమును సాక్షి వలె చూచు చుండువాడు).

4. న చక్షురస్య కరణం విద్యతే ఇత్యతః అచక్షుష్కం. ( చక్షువు అను ఇంద్రియము లేదు; అందుచేత అచక్షువు).

228. **అచక్షుశ్శ్రోత్రం** =

1. చక్షుశ్చ శ్రోత్రంచ నామరూప విషయే కరణే సర్వ జంతూనాం తే అవిద్యమానే యస్య తదచక్షుశ్రోత్రం. "యస్సర్వజ్ఞ స్సర్వవిత్ " ఇత్యాది చేతనా వత్వ విశేషణత్వాత్ . ప్రాప్తం సంసారిణమివ చక్షుశ్రోత్రాదిభిః కరణైర్థసాధికత్వం తదిహ అచక్షు శ్రోత్రమితి వార్యతే - "పశ్యత్య చక్షుస్స శ్రుణోతి అకర్ణః " ఇత్యాది దర్శనాత్. (నామరూపములుగల సమస్త జంతువులకు కన్ను, చెవి కరణములు - ఇంద్రియములు. ఇవి లేని జంతువు "అచక్షు శ్రోత్రం". ఇట్టి జంతువులవలె పరమాత్మకు కన్ను, చెవులు (చక్షుశ్రోత్రములు) లేవు. "సర్వజ్ఞుడు సర్వవిద్" అని శ్రుతి భగవంతుని గిజించి విశేషణములు చెప్పినప్పుడు సాధారణ సంసారివలె చక్షుశ్రోత్రములు మొదలగుసింద్రియములు ఉండవచ్చునను అపోహ "అచక్షుశ్రోత్రం" అనుటవలన నివారింపబడినది. భగవంతుడు అవియములు లేనివాడు. ఈ విషయము ధృఢము చేయుచు "పశ్యత్య చక్షుస్స శ్రుణోతి అకర్ణః " ( కన్ను లేకయే చూచును, చెవిలేకయే వినును) అని చెప్పబడినది.

2. " చక్షుః శ్రోత్ర శూన్యం ( కన్ను, చెవి లేనివాడు).

229. **అచింతనీయః** = చింతుతు మశక్యః. (చింతించుటకు - ఆలోచించుటకు - శక్యము కానివాడు; ఆలోచనకందనివాడు).

230. **అచింత్యః** =

1. నచింతయితుం శక్యతే ఇత్య చింత్యః. ( ఊహించుటకు నలవి కానివాడు, చింతింప శక్యము గానివాడు).

2. చింత్యః అనుమేయః, తద్విలక్షణః అచింత్యః. ( ఇట్టివాడు అని అనుమానించుటకు అవకాశము ఉండువాడు చింత్యుడు. అది కానువాడు అచింత్యుడు).

3. "మనసోపి అవిషయః, మనో(అ)తీతం" ( శ్రీధరీయ వ్యాఖ్యా). ( మనసునకు విషయము కానివాడు - మనసులో ఇట్టి వాడని అలోచించుటకు వీలు కానివాడు).

4. "ప్రత్యక్షా తీతః, ప్రత్యక్షా గోచరత్వాత్, అచింత్యః అనుమానా గమ్యః " ( భాష్యోత్కర్ష దీపికా). (ప్రత్యక్ష ప్రమాణమునకు మించినవాడు, ప్రత్యక్ష ప్రమాణమునకు మించినవాడు, ప్రత్యక్ష ప్రమాణముద్వారా తెలుసుకొనుటకు వీలుకానివాడు, అనుమాన ప్రమాణమునకు అందనివాడు, అనగా - అనుమానించుటకైనను వీలుపడనివాడు).

5. అవ్యక్తత్వాత్ అచింత్యః. (వ్యక్తము కాడు, కంటికి కనబడడు. అందుచేత అచింత్యుడు).

6. అంతఃకరణ వృత్త్య విషయ భూతం. (అంతఃకరణ వృత్తికి విషయము కానివాడు - అంతఃకరణముచే ఇటువంటివాడని అలోచించుటకు వీలు పడనివాడు).

7. వాఙ్మనస వృత్తిభిః అగోచరం. ( వాక్కు యొక్క వృత్తి చెప్పుట, మనస్సు యొక్క వృత్తి చింతించుట. వాక్కుచే ఇటువంటివాడని చెప్పుటకుగాని, మనసులో ఇటువంటివాడని అలోచించుటకుగాని అందనివాడు).

8. చిత్త వృత్త్య భావాత్ అచింత్యః. ( చిత్తమనునది లేకపోవుటవలన అచింత్యుడు).

9. నిర్విశేషాత్మనా అచింత్యః. (విశేషములు లేకపోవుటవలన అచింత్యుడు).

10. "యద్ధి కరణగోచరం తత్ మనసాపి చింత్యం, తద్విపరీతత్వాత్ అచింత్యం " ( శ్రీ శంకరః). (ఇంద్రియములకు గోచరమైనది మనసు చేత కూడా అలోచింపతగినది. ఇంద్రియములకు తెలిసినది మనసునకు కూడా తెలియనగును. అట్లు కానిదికనుక అచింత్యము).

11. "చింత్యం చింతా యోగ్యం, రూపాది ప్రకాశకార్యేణ అనుమేయం, చక్షురాది సముదాయాత్మకం లింగశరీరం అప్రత్యక్షం, తతః అపి అన్య ః అచింత్య ః". ( శ్రీ నీలకంఠ వ్యాఖ్యా). (చింత్యమనగా చింతించుటకు అవకాశమున్నది, రూపములు మొదలగునవి కలిగియుండుటచేత అనుమానింప తగినది. సూక్ష్మేంద్రియములుగల లింగ శరీరము (సూక్ష్మ శరీరము) ప్రత్యక్షముగా కనబడదు. దానికంటె కూడ విలక్షణమైనది, వేఱైనది. అందువలన అచింత్యము).

12. అయం ఈదృశః ఇతి విశ్వప్రపంచ విలక్షణత్వేన చింతయితం అశక్య త్వాత్‌వా, అచింత్యః. (ప్రపంచమంతటికన్న వేఱై ఇతడిట్టివాడు అని చింతించుటకు నలవికానివాడు. అందుచేత అచింత్యుడు).

13. "యత్ హి ఇంద్రియ గోచరం వస్తు తత్ చింతావిషయత్వమాపద్యతే. అయంతు ఆత్మా అనింద్రియ గోచరత్వాత్ అచింత్య ః " ( శ్రీ శంకరః). ఇంద్రియములకు గోచరమగుదానిని చింతించుటకు నలవి యగును. ఆత్మ ఇంద్రియములకు గోచరము కాదు. అందుచేత మనసునకు కూడా గోచరము కాదు. అందుచేత అచింత్యము).

14. "ప్రమాత్రాది సాక్షిత్వేన సర్వ ప్రమాణా గోచరత్వాత్ అచింత్య ః" ( శ్రీ శంకరః). ( ప్రమాత - జీవుడు - లేక అన్నిటిని కొలుచువాడు - మొదలగువాటికి కూడా సాక్షియగుటవలన ఏ ప్రమాణములద్వారా నైననూ తెలియబడనివాడు).

15. సత్వాది గుణత్రయ సంపర్కము - సత్వరజస్తమములు అను మూడు గుణముల సంపర్కము - లేనివాడు కాన ఇట్టి వాడని ఊహింప శక్యము కానివాడు.

16. "అవ్యక్తోఽయ మ చింత్యో ఽయ మవికార్యో ఽయ ముచ్యతే I" ( శ్రీమద్భగవద్గీత - 25). పై శ్లోకమునకు వ్యాఖ్యానము: - "ఇంద్రియైర్వ్యజ్యతే స్థూలదేహాదిర్వ్యక్త ముచ్యతే I ఆత్మా రూపాది హీనత్వా న్నాయం ప్రత్యక్షగోచరః I ప్రత్యక్షేణ గృహీ తో ర్థో (అ)నుమేయః స్యాత్స దైక్వచిత్ I నా ప్రత్యక్షే అనుమేయత్వ మచింత్యే(అ)తీంద్రియే భవేత్ I రూపాది భాన కార్యేణ చింతార్హో లింగదేహకః I చక్షురాది సమూహాత్మా తద్భిన్నో(అ)య మహోభవా II" (గీతాభావ ప్రకాశము - 2 - 25). (ఇంద్రియములకు గోచరమగు స్థూలదేహము మొదలగునవి వ్యక్తములు - కనబడునవి, స్పష్టముగా తెలుసుకొనుటకు వీలగునవి. రూపము మొదలగునవి లేనందున ఆత్మ ప్రత్యక్షప్రమాణము వలన తెలుసుకొనుటకు శక్యముకానిది. ప్రత్యక్షప్రమాణముచేత తెలుసుకొనిన వస్తువు అనుమానించతగి యుండును - అనగా, అనుమాన ప్రమాణము ద్వారా తెలియనగును. ప్రత్యక్ష ప్రమాణముచేత తెలుసుకొనుటకు వీలు కానిది. అనుమానించుటకు కూడా వీలు లేనిదే. అందుచేత అది అతీంద్రియము - అనగా, ఇంద్రియశక్తికి మించినది. అందుచేత అచింత్యము - ఇటువంటిది అని చింతించుటకు వీలుకానిది. రూపము గలిగియుండి పైకి కనబడుతూ ప్రకాశముగా ఉండుటవలన లింగ దేహము - సూక్ష్మదేహము - చింతించుటకు, ఊహించుటకు వీలగును. కాని ఆత్మ అట్టిది కాదు. అందుచేత చింతించుటకు వీలుకానిది - అచింత్యము).

17. "అచింత్యం తన్మనో వృత్తే రవ్య గోచరమక్షరం" ( గీతాభావప్రకాశము 12 - 26). (మనస్సు యొక్కవృత్తి - అనగా,వ్యాపారము - చింతించుట, ఆలోచించుట. ఆ మనోవృత్తికి. ఆమనోవృత్తికి అందనివాడు).

18. పైవిషయమునే ఉపనిషత్తుకూడా చెప్పుచున్నది :- "యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ" (వాక్కులు, మనస్సు ఆత్మను పొందలేక - నిర్ణయింపలేక - అనగా, ఇట్టివాడని చెప్పుటకు వీలుకాక, ఊహించుటకు అయినా వీలుకాక తిరిగి వచ్చినవి).

19. "యద్వా చా నా భ్యుదితం, యన్మనసా న మనుతే" (ఏది వాక్కుచే చెప్పుటకు పీలుకాదో, మనస్సులో భావించుటకు వలనపడదో అది అచింత్యము).

20. "అచింత్యాః ఖలు యే భావాః న తాం స్తర్కేణ యోజయేత్ I ప్రకృతి భ్యః పర, యచ్చ తదచింత్యస్య లక్షణం II" (ఏ భావములు చింతించుటకు వలను పడదో వాటిని తర్కము చేత - యుక్తులచేత - సాధింప ప్రయత్నించకూడదు. ప్రాకృతములైన వస్తువులకన్న ఉత్కృష్టమైనది అచింత్యము - చింతించుటకు పీలులేని లక్షణములు కలది - అట్టిది పరమాత్మ). (మనస్సునకు ఇంద్రియములకు తెలుసుకొనుటకు పీలుకాని పిషయములు తెలుసుకొనవలెననిన పేదము వలన తెలుసు కొనవలెను. వాటికి పేదమే ప్రమాణము).

20. ప్రకృతి కంటే పేఱులక్షణములు గలదిగా నున్నపే అచింత్యములు.

231. <u>అచింత్య రూపం</u> =

1. "న అస్యరూపం పిద్యమానమపి కేన చిత్ చింతయితుం శక్యతే ఇతి అచింత్యరూపః" (శ్రీశంకరః). (ఇతని రూపము తెలిసినది. అయినప్పటికి ఎవనికిని చింతింప శక్యముకానిది).

2. "సకలేతర పి సజాతీయ రూపం" (శ్రీ రామానుజః). (ఇతర సజాతీయరూపము లేనివాడు).

3. అచింత్యమహిమత్వతః నా స్య చింతయితుం శక్యం రూపం కేనాపితం తథా" (గీతాభావ ప్రకాశము - 8 - 69). (చింతించుటకు పీలుకాని మహిమకలవాడగుటచేత చింతింపరాని రూపము కలవాడు).

4. "సర్వస్యధా తారమచింత్య రూపం" (శ్రీమద్భగవద్గీత - 8 - 9).

5. నచింత యితుం శక్యతే అస్య రూపం ఇతి అచింత్యరూపం, సర్వ ప్రత్యయ పిషయంస్వభావమితి యావత్. నను ఆత్మా చేతన రూపః సర్వ గతః, సర్వ ప్రపంచ పిలక్షణో (అ)స్తీత్యేవం చింతయితుం శక్యత్వాత్ కథ మచింత్య రూపత్వ మాత్మనః ఇతి చేన్న. ఆ తనశ్చేతనత్వం నామ చేత్య ప్రకాశకత్వం, తస్య చేత్యం పినా అనుప పన్నం ఆత్మ వ్యతి రేకేణ పరమాత్మ తశ్చేత్యస్యా సంభవాత్. అతః ఆత్మ నశ్చేతనత్వం నసంభవతి. తథా సర్వగతత్వమపి న సంభవతి గమనక్రియా యాః అభావాత్ ఏవం ప్రపంచ పిలక్షణత్వమపి న సంభవతి, స్వవ్యతిరిక్త ప్రపంచస్యాభావాత్. ఇత్థం అస్తిత్వమపి న సంభవతి. ఆశ్రయా భావాత్, తస్మా దుపపన్నమచింత్య రూపత్వ మాత్మనః. (భగవంతుని రూపము ఇటువంటిది అని చింతించుటకు శక్యము కానిది కనుక అచింత్యము. ఏ ప్రయత్నముచేతనైనను - ఏ మాటలుచేతనైననను చెప్పుటకు పీలుకాని స్వభావము కలవాడు. అయితే ఆత్మచే తన రూపము, చైతన్యారూపము - అన్నింటిలోని ఉన్నది, సమస్త ప్రపంచలక్షణములకంటె పేఱైన లక్షణములుకలది అని చెప్పుచున్నారు కదా| అచింత్యరూపుడు అని చెప్పుటకు ఎట్లు పీలగును - అట్లు కాదు, ఏలయన - ఆత్మ చేతనత్వరూపము అనగా ప్రకాశించుట. ఇది లేనియెడల జడ ప్రపంచముకంటె పిలక్షణమైనది కానేరదు. చేతనత్వము లేకున్న గమనక్రియ ఉండదు. , - అన్నింటిలోను ఉండజాలదు - ప్రపంచము తనలోనుండే పుట్టినది కనుక, తానే ప్రపంచముగా మారెను. కనుక ప్రపంచము కంటె పేఱు లక్షణములు కలవాడుకాడు - ప్రపంచమంతా తానేకనుక. ఇట్లు చెప్పుటకు పీలుకానివాడు కనుక అచింత్యుడు).

232. <u>అచిత్</u> = జడము, అచేతనము; చైతన్యము లేనిది.

233. <u>అచిచ్ఛక్తిః</u> = మాయా.

234. <u>అచింత్యశక్తిః</u> =

1. యస శక్తిః అఘటిత ఘటనా సామర్థ్యతః అచింత్యాస్యాత్ సోయం అచింత్య శక్తిః.

(అసంభవమును సంభవించునట్లు చేయు సామర్ధ్యముగల భగవంతుని శక్తి చింతించుటకు వీలుకానిది. అందుచేత అతని శక్తి అచింత్య శక్తి - అట్టి శక్తి కలవాడు).

2. అచింత్యా చింతా (అ)విషయీ భూతా చిచ్ఛక్తి ః, తద్వాన్ అధవా, అచింత్యా ః చింతయితు మశక్యా ః జగత్సరాది సహకారి త్వేన అపేక్షితా ః యస్య సో అచింత్యశక్తి ః - చిచ్ఛక్తి ః - చైతన్య శక్తి ః. ( చింతించుటకు - ఏటువంటిదో అని ఆలోచించుటకు కూడ వీలు పడనిది చిచ్ఛక్తి - చైతన్య శక్తి - అట్టి శక్తికలవాడు, లేక, సృష్టికాలమందు అందుకు సహకరించేటటువంటి, ఇటువంటివి అని చెప్పనలవి కానివివన్నీ, చింతించుటకు అయినను అలవి కానటువంటివన్నీశక్తులు కలవాడు).

235. <u>అచేతనము</u> =

1. జడం; జ్ఞానశూన్యం ఇతికర్తవ్యతా జ్ఞాన శూన్యం. (జడము; జ్ఞానము లేనిది. ఇది ఇట్లు చేయవలయునను జ్ఞానము లేనిది).

2. చేతనరహిత ః, నిర్జీవ ః. (చైతన్యము లేనిది, ప్రాణము లేనిది).

3. ఘట పటాది (ఘటము, పటము మొదలగునవి - కుండ, బట్ట వంటివి).

4. అచేతనమైన సువర్ణము వలన పుట్టిన కట కార్యాభరణముల చందంబున అచేతనమగు అవ్యక్తమువలన పుట్టిన మహత్తత్త్వము మొదలగు ఇరువది నాలుగు తత్వములు అచేతనములు.

5." కాలకర్మ స్వభావంబులం దగులువడక సమస్తంబును జీవయుక్తంబుజేయు నీశ్వండ చేతనంబును నచేతనంబుగ నొనర్చె." ( శ్రీ మదాంధ్ర మహాభాగవతము - 2 - 5 - 86). (పరబ్రహ్మ చైతన్యా ఘనము - చిత్ ఘనం - ఘనీభవించిన చైతన్యము - ప్రపంచములోని వస్తువులు - అనగా, ప్రకృతి, దాని వికృతులనుండి పుట్టినవన్నియు జడములు, అచేతనములు - పరబ్రహ్మ ఈ జడ వస్తువులన్నింటిలోను ప్రవేశించి వాటికి తన సత్తానిచ్చి ఈ అచేతనములను చేతనములుగా చేసెను. - "తత్ సృష్ట్వా తదేవానుప్రావిశత్ " ( దానిని సృష్టించి దాని లోనే ప్రవేశించెను) అని శ్రుతి - లోకములను - అనగా, లోకములోని వస్తువులను సృష్టించి వాటిలోనే ప్రవేశించెను).

236. <u>అచేతనః</u> =

1. అవివేకినః ; వివేకశూన్యా ః. (వివేకము లేనివారు; మంచి చెడ్డలు నిర్ణయము తెలియని వారు; అవివేకులు).

2. చేత ః కార్యం హి వస్తు యధాత్మ్య నిశ్చయ ః, తదభావాత్ అచేతన ః - (మనస్సు లేక చిత్తముయొక్క వృత్తి. వస్తువు యొక్క యాధాత్మ్యమును - నిజస్థితిని - నిశ్చయించుట. అది లేకపోవుట చేత అచేతన ః).

3. " ఆత్మావలోకన సమర్థ చేతో రహితాః". ( శ్రీ రామానుజః). (ఆత్మను దర్శించుటయందు సమర్థతగల చిత్తము లేనివాడు).

4. దుష్ట చేతన ః ( దుష్టాత్ములు).

237. <u>అచ్యుత ః</u> =

1. అవికారః ( వికారములు, మార్పులు లేనివాడు).

2. సర్వదా నిర్వికారః - (ఎప్పుడైనను వికారములు, మార్పులు లేనివాడు).

3. క్షతి రహిత ః ; నాశ రహిత ః. ( క్షీణించనివాడు; నాశము లేనివాడు).

4. షడ్భావ వికార శూన్య త్వాత్ అచ్యుతః. ( ఆరు విధములైన వికారములు లేకపోవుటవల్ల అచ్యుతుడు).

5. నాస్తి చ్యుతం స్ఖలనం స్వపదాత్ యస్య సః. (తనయొక్క పదము, స్థానమునుండి, అనగా, పరమపదమగు వైకుంఠమునుండిగాని, జగత్తుయొక్క సృష్టి స్థితి లయములు చేయు పదవి నుండి

గాని ఎప్పుడూ దిగజారనివాడు).

6. ఆశ్రిత సంరక్షణ వ్రతాన్నచ్యుతే త్యచ్యుతః. (తనను ఆశ్రయించుకొని యున్న భక్తులను సంరక్షించే వ్రతమునుండి దిగజారనివాడు).

7. స్వరూప సామర్థ్యాత్ న చ్యవతే ఇత్యచ్యుతః, స్వపదాశ్రితాన్న చ్యవతీతవా. (స్వరూప సామర్థ్యమునుండి, అనగా, - సచ్చిదానందము, అనంతము, అవ్యయము అగుటవలన వాటి శక్తి గలిగియుండు, సామర్థ్యమునుండి భ్రంశము నొందనివాడు; లేక, తన స్థానము అయిన వైకుంఠమునాశ్రయించి యున్న భక్తులను భ్రంశము నొందింపనివాడు, సంసార సముద్రమున జారిపోకుండ చూచువాడు).

8. స్వరూప చ్యుతిః విక్రియా, తద్రహితః; చ్యుతి రహితః, (స్వరూపమునుండి దిగజారుట; అనగా వికారములు లేకుండుట, అవి లేనివాడు).

9. నిర్దోషగుణాత్మక విగ్రహాత్ అచ్యుతః. (దోషగుణములు లేనటువంటి రూపము గలవాడు గనుక అచ్యుతుడు).

10. చ్యుతిరహితః. (చ్యుతి అనగా జారుట, తగ్గుట, తెగిపోవుట, ఇవి లేనివాడు).

11. అన్నియు నశించినను తాను నశించని వాడు.

12. "శాశ్వతం శివ మచ్యుతం" ఇతి శ్రుతేః - (నారాయణోపనిషత్) (మంత్రపుష్పము).

13. స్వస్వభావాదచ్యుతః. (తన స్వభావమునుండి చ్యుతి లేనివాడు, ఎప్పుడూ ఒకే రీతిగ నుండువాడు).

14. సర్వప్రకారేణాపి చ్యుత్యభావాత్ అచ్యుతః. (ఏ ప్రకారముగా చూచినను చ్యుతిలేనివాడు - సృష్టి, స్థితి, లయములు చేయు శక్తినుండికాని, తన నిత్యత్వమునుండి కాని, అద్వయస్థితినుండికాని దిగజారనివాడు, ఎప్పుడూ ఒకే విధముగా - సూక్ష్మాతి సూక్ష్మముగా నుండువాడు).

15. "యస్మాన్నచ్యుతే పూర్వోహం అచ్యుతస్తే న కర్మణా । ". (పూర్వమున్న స్థితినుండి చ్యుతిలేనివాడు. అందుచేత అచ్యుతుడు).

www.akshamala.org

238. <u>అచ్యుతత్వము</u> =

1. అమృతత్వం (మోక్షము లేకపోవుట; చ్యుతిలేని స్థితి; తన స్వభావమునుండి దిగజారకపోవుట).

239. <u>అచ్యుతాత్మా</u> =

1. అచ్యుతః ఆత్మని యస్యః (అచ్యుతుడు మనసులో కలవాడు),

2. అచ్యుతైక చిత్తః (అచ్యుతుడొక్కడే మనసులోకలవాడు).

240. <u>అచ్యుత పదము</u> =

1. చ్యుతిలేనట్టి పదము; ఎల్లపుడూ ఒకేలాగున నుండు పదము; శాశ్వతపదము; పరమ పదము; వైష్ణవ పదము; వైకుంఠము.

2. "మ " మనుజేంద్రోత్తమ యేను నీకు ద్రిజగన్మాంగల్యమై యొప్ప జె|ప్పిన కృష్ణకథా సుధారసము సంప్రీతాత్ములై భక్తి గ్రోలిన పుణ్యాత్ములు గాంతురిందు సుఖముల్ నిర్ధూత సర్వాఘులై| యన యంబుందుని గాంతు రచ్యుత పదంబై నట్టి కైవల్యమున్ ||" ( శ్రీమదాంధ్ర మహాభాగవతము - 10 - ఉ.భా. - 1337).

241. <u>అచ్ఛిన్నుడు</u> =

1. అభేద్యః ( భేదింప నలవికానివాడు - ముక్కలు చేయబడనిది; చీల్చబడనిది). (చూడుము = ' అచేద్యః ' ).

242. <u>అచ్ఛేద్యః</u> =

1. ఛేదింప నలవికానివాడు.

2. అవయవవిభాగం కర్తుం న శక్యం, నిరవయవత్వాత్; (ఆత్మ అవయవములు లేకుండుటవలన అవయవ విభాగం చేయుటకు శక్యము కానివాడు).

3. సూక్ష్మత్వేన ఛేదనా ద్యయోగ్యత్వాత్ ఆత్మా నాశరహితః, అతః నిత్య ః. (సూక్ష్మము - చిన్నది - యగుటవలన ఛేదించుటకు నలవికానందున నాశరహితుడు; అందువల్ల నిత్యుడు).

4. "నైనం ఛిందంతి శస్త్రాణి" (శ్రీమద్భగవద్గీత - 2 - 23). "అచ్ఛేద్యో యమదా హ్యోయం" (శ్రీ మద్భగవద్గీత - 2- 24). పై శ్లోకభాగమునకు వ్యాఖ్యానము :- "శస్త్రాణ్యంగ విభాగేన ద్విధా కర్తుం చిదాత్మకం| ప్రసిద్ధా నాశకా ఏ తే ప్రభావంతి న చాత్మని| పృథివ్యబ్వహ్ని వాయూనాం నాశకత్వ ప్రసిద్ధ తః| తేషామస్యాంతరో హ్యాత్మా తం పి నాతే మృషాత్మక ః - - - సత్తా స్ఫూర్తి ప్రదాతాస్తి శస్త్రా దీనామయం యత ః| ప్రేరకో(అ)ంతరామి తయా కథయేతం మిమాన్యపి| శస్త్రాదీని ప్రవధ్వ్యస్తం స్వ వ్యాపారైక గోచరం| . (గీతాభావప్రకాశము - 2 - 290, 294, 295, 300, 301). (ఆత్మను ముక్కలు చేయుటకు ఆయుధములకు శక్తి లేదు. ఆయుధములు, భూమి, నీరు, అగ్ని, వాయువు అన్నింటినీ నాశము చేయునవియని లోకములో ప్రసిద్ధిగా ఉన్నప్పటికీ ఆత్మని నాశము చెయలేవు. ఎందుచేతననగా, వీటిని నాశము చేయునది ఆత్మ. వాటి అన్నింటిలోను ఆత్మ అంతర్యామిగా నున్నది. వాటిలో ఆత్మ లేకున్నయెడల అవి ఎందుకు పనికి రానివి, నిస్సత్తువలు అయిపోవును, ఏమియు చేయనేరవు. వాటిలోపల అంతర్యామిగా ఉండి, వాటికి తన సత్తా స్ఫూర్తినిచ్చి వాటిని ప్రేరేపించునది ఆత్మయే. అందుచేత శస్త్రములు, భూతములు ఆత్మని ఏ విధముగానైనను నాశము చేయలేవు, ఛేదించలేవు. అందుచేత ఆత్మ అచ్ఛేద్యుడు).

243. <u>అజః</u> =

1. బ్రహ్మ; విష్ణువు; చతుర్ముఖ బ్రహ్మ.

2. నజాయతీ ఇత్యజః ; నజాతః ఇత్యజః. (జననము లేనివాడు, పుట్టనివాడు).

3. కదాపి న జాయతే ఇత్యజః, అజరామృత శరీరత్వాత్ - "అజరో అమృతో అభయః" ఇతి శ్రుతే ః. (అజరుడు = ముసలితనము లేనివాడు; అమరుడు = మృత్యువు లేనివాడు; అని శ్రుతి చెప్పుచున్నది. అందుచేత చావు,పుట్టుట లేనివాడు. ఎన్నడైనను పుట్టియుండనివాడు. పుట్టినవానికి చావు తప్పదు. చచ్చినవాడు పుట్టక తప్పదు. అమరుడు అని శ్రుతి చెప్పుటవలన చావు లేనివాడు - చావులేనివాడు పుట్టడు).

4. "న జాయతే, మ్రియతేవా విపశ్చిత్" ఇతి శ్రుతే ః- (ఆత్మ పుట్టదు, నశింపదు).

5. పై విషయము శ్రీమద్భగవద్గీతలో చెప్పబడినది : - "నజాయతే, మ్రియతే వా కోదా చిన్నాయం భూత్వా భవితావా నభూయః I" (ఆత్మ పుట్టినది కాదు, చనిపోవునదికాదు; ఒకప్పుడు ఉండి ఒకప్పుడు లేకుండునది కాదు). పై శ్లోకమునకు వ్యాఖ్యానము :- "నజాయతే న ఉత్పద్యతే - జనిలక్షణా వస్తు విక్రియా నవిద్యతే ఇత్యజః - యోహి అభూత్వా భవితా నజాయతే ఇత్యుచ్యతే, నైవమాత్మా అతః న జాయతే; యస్మాత్ యేవం తస్మాత్ అజః . (శ్రీ శంకరః). (ఆత్మ పుట్టినది కాదు - అనగా షడ్భావవికారములలో మొదటిది యగు జన్మ లక్షణము లేనిది. అందుచేత అజుడు. ఎవడు ఇదివఱకు లేకుండి, ఇప్పుడు ఉన్నాడో వాడు పుట్టినవాడు. ఆత్మ అట్టివాడు కాడు. ఇదివఱకు లేకుండి ఇప్పుడు ఉన్నవాడు కాడు. నిత్యుడు, సర్వకాలములందు ఉండువాడు. అందుచేత అజుడు).

6. జన్మ రాహిత్యా దజః (జన్మలేనందువలన అజుడు).

7. జన్మాద్యభావత్ అజః. (జన్మ మొదలగునవి లేనందువలన అజుడు).

www.akshamala.org

8. జన్మ శూన్య ః జననాది దోషరహిత ః - (జన్మ లేనివాడు; జననము మొదలగు దోషములు లేనివాడు).

9. "నజాతో నజ నిష్యతే" ఇతి శ్రుతేః. (పుట్టినవాడు కాడు; ఇక ముందు పుట్టువాడు కాడు).

10."నహి జాతో నజాయేయం - - - క్షేత్రజ్ఞః సర్వ భూతానాం, తస్మాత్ అహం అజస్స్మృత ః " (మహాభారతము - శాంతిపర్వము). (నేను ఒకరినుండి పుట్టినవాడను కాను, ఇటుపైని పుట్టబోను, నేను సమస్తభూతములకు అంతర్యామిగా క్షేత్రజ్ఞుడుగా ఉన్నాను - అందుచేత ' అజుడు ' అనిపించుకొనుచున్నాను).

11.(1) యో మామ జమనాదించ వేత్తి లోకమహేశ్వరం. ( శ్రీమద్భగవద్గీత - 2 - 3). ( శ్రీమద్భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు తాను జన్మలేడని చెప్పియున్నాడు- " నేను జన్మ లేనివాడనని, ఆదికారణము - లేనివాడనని - నేను కార్యవస్తువు కానని - లోకములన్నింటికి ఈశ్వరుడనని ఎవరు తెలియుదురో -" అని చెప్పియున్నాడు. -).

11.(2) "నమే విదుః సుర గణాః ప్రభవం న మహర్షయ I అహమాదిర్హి దేవానాం మహర్షీణాంచ సర్వశః II" ( శ్రీమద్భగవద్గీత - 10 - 2). పై శ్లోకమునకు వ్యాఖ్యానము : - " నానా విభూతి భిర్ది వ్యయా విర్భావం విలక్షణం I న శక్రాద్యాః సురగణాః నభృగ్వాద్యా మహర్ష యః I సర్వజ్ఞా అపి యే విష్ణోః ప్రభావం తే విదుః పరం Iయతస్తేషాం హి దేవానాం మహర్షీ నాంచ సర్వ శః I ఉత్పాదకతయా బుద్ధి ప్రేరకత్వేన సర్వధా I అహమాది ర్జగత్కర్తా నా తో జానంతి మత్కలాం II. ( గీతాభావ ప్రకాశము - 10 - 8 to 11). (దేవతలను మహర్షులను నేనే సృష్టించి వారిలో ఆత్మారాముడుగా నుండి వారి బుద్ధిని ప్రేరేపించువాడను. నేనే ఈ జగత్తు నంతటినీ సృష్టించితిని. అందుచేత వాఱందరికంటె నేను ముందువాడను. అందుచేత ఆదేవతలు మహర్షులు సర్వజ్ఞులు అయినప్పటికీ నా జన్మ వారికి తెలియదు. నేనెట్లు ఉద్భవించితినో ఎవరికీ తెలియదు - వీరికే తెలియనప్పుడు ఎవరికినీ తెలియదన్నమాటే). ( ఈ జగత్తులోని వస్తువులన్నియు భగవంతునిలోనుండి - ఒకదానిలోనుండి ఒకటిగా పుట్టినవే. కాని భగవంతుడు ఏలాగున పుట్టెనో, ఆవిర్భవించెనో అను విషయము ఎవరికిని తెలియదు. అందుచేత అతనిని అజుడు అని అనాదియని చెప్పుచున్నారు. అనాదిత్వమే - ఆది లేకపోవుటయే - అజత్వము).

11(3). "అజోసి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోపి సన్ I ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మ మాయయా II" ( శ్రీమద్భగవద్గీత - 4 - 6). ( " జననమరణములు లేనివాడనైనప్పటికీ, సమస్త భూతములకు ఈశ్వరుడనైనప్పటికిన్నీ, నా ప్రకృతిని అధిష్ఠించియుండి, నా మాయ చేత లోకములో పుట్టుచున్నాను." అని శ్రీకృష్ణభగవానుడు చెప్పెను - సర్వజ్ఞుడు ఈశ్వరుడు అయిన పరబ్రహ్మకు పాప పుణ్యములు లేవు కదా, జన్మ ఎట్లు కలిగినది అని సంశయము కలుగునేమోయని ఈ విధముగా శ్రీకృష్ణుడు చెప్పెను. పై శ్లోకమునకు వ్యాఖ్యానము ఈ క్రింది విధముగా నున్నది :- " పూర్వదేహ సంబంధో జన్మ తద్వర్జితో హ్యహం I పూర్వదేహస్య విచ్ఛేదో(అ)వ్యయ స్తద్రహితో (అ)పిసన్ I విచిత్రానేక శక్త్యాఢ్యాం మాయాఖ్యాం ప్రకృతిం స్వికాం I స్వోపాధిభూతా మత్యంతా సంభావిత ప్రదర్శినాం I చిచ్ఛాయాయా వశీకృత్య స్యామహం దేహవానివ I అజాతోజాత ఇవ చ స్వేచ్ఛాయా స్వాత్మ మాయాయాII". ((గీతాభావప్రకాశము - 4 - 34 - 37). (జన్మము అనగా ఇదివరలో లేని దేహముతో అత్మకు సంబంధము అగుట. అటువంటి జన్మ నాకు లేదు. పూర్వ దేహమును విడిచిపెట్టుట మరణము. ఇట్టి మరణము నాకులేదు. అందుచేత నేను జననమరణములు లేని వాడను, బ్రహ్మ మొదలుగా గల సమస్త భూతములకు ఈశ్వరుడను, నియమించువాడను. నా మాయయే ప్రకృతి, ప్రకృతియే నా మాయ. నేను దానిని అధిష్టించి యుందును. ఈ

మాయ నాకు ఉపాది. దానిలోనే నేను ఉందును. అసంభవమైన వాటిని- మానవ దృష్టిలో సంభపించుటకు పీలుకానివాటిని, మానవ జ్ఞానమునకు మించినవాటిని - ప్రదర్శించగలశక్తి - కలుగచేయగలశక్తి- కలది. అట్టి మాయకు నేను నా చిచ్ఛక్తితో నావశము చేసుకొనియున్నాను. దాని ద్వారా నేను దేహ సంభంధమును పొంది దేహిగా - జన్మము కలవాడుగా - నుందును. జన్మ లేనివాడనైనను నా ఇష్టానుసారముగా జన్మము నొందిన వాడువలె నుందును).

11(4). ఈ పిషయము మోక్షధర్మములో కూడ చెప్పబడినది. "మాయా హ్యేషా మయా సృష్టా యన్మాం పశ్యసినారద I సర్వభూత గుణైర్యుక్తం నతు మాం ద్రష్టుమర్హసి II (గీతాభావప్రకాశము - 4 - 37). (నారదా ! ఇప్పుడు నీవు నన్ను చూచుచున్నది నేను సృష్టించిన మాయ. సమస్త భూతగుణములతోను కూడిన నన్ను నీవు చూడలేవు - అనగా, - ఇప్పుడు నీవుచూచుచున్న నా ఆకారము నేను సృష్టించిన మాయయే. స్వస్వరూపములోనున్న నన్ను నీవు చూడలేవు). " మోక్షధర్మోక్త రీత్యాపి వస్తుతోహం సిరాకృతి ః I యస్యా పిద్యాది సంబంధో జన్మ తస్యైవ యుజ్యతే II. నారద దృస్య శుద్ధస్య కధా భూత మయం వపు ః II" (గీతాభావప్రకాశము - 4 - 38,39). (మోక్షధర్మములో చెప్పిన ప్రకారము - యధార్ధముగా నేను ఆకారము లేనివాడను. ఎవనికి అపిద్యతో సంబంధము కలుగునో వానికే జన్మము కలుగును. సిరవద్యుడు, శుద్ధుడు, మాయాతీతుడు అయినవానికి - భగవంతుడనైన నాకు - భూతముల సంఘాతము వలన కలిగిన శరీరమెట్లు కలుగును ?). (మాయ - ప్రకృతి - వలననె శరీరము కలుగును).

11(5). "తథైవోక్తం పురాణేపి బ్రహ్మాండాఖ్యే మహర్షిణా I స్త్రీ పుం మలానుషంగాత్మా నాస్య పిజాయతే I కింతు సిర్దోష చైతన్యం సుఖసిత్యాం స్వకాం తనుం I ప్రకాశయతి నైపేయం జనిర్విష్ణోర్న చాపరా II" (గీతాభావప్రకాశము - 4 - 40, 41). (బ్రహ్మాండపురాణములో వ్యాసమహర్షిచే ఈ పిషయము ఇట్లు చెప్పబడినది :- ( స్త్రీ పురుషుల మలానుసంగముతో కలిగిన దేహము పరమాత్మకు కలుగదు. మాయవలన కలిగిన త్రిగుణముల తాలుకుఏ పిధమైన దోషములు లేని శుద్ధ చైతన్య ఘనమై, సిత్యానందమయమైన తన తనువును పరమాత్మ - అంతవఱకు ప్రకాశ ముగా కనబడని దానిని - ప్రకాశింపచేయును. అనగా, - అందఱికి తను ఉన్నట్లుగా గోచరింపచేయును. పిష్ణుని జన్మ అనగా ఇదియే - పిష్ణువు జన్మించెను అనగా దాని అర్ధమిదియే - ఇంకొక పిధముగా అతను జన్మించుట కాదు).

11(6). "సిత్యో య ః కారణోపాధి ః మాయా భ్యోనైక శక్తిమాన్ I స ఏవ భగవద్దేహ ః ఇతి భాష్య కృతాం మతం II" (గీతాభావ ప్రకాశము - 4 - 42). ( జ్ఞాన బలాదులగు షడ్విధ శక్తి గలవాడు భగవంతుడు. మాయయే ఉపాధిగా గల సర్వశక్తిమంతుడు. అతనితో కలిసి యుండునది - సిత్యానపాయిని - ఎల్లపుడు పిడువకుండ నుండు పైష్ణవమను పేరుగల లక్ష్మీ రూపమైనదానితో కలిసి యుండునదే భగవంతుని దేహము - అని భాష్యకారుల మతము - అభిప్రాయము - అనగా, - మఱియొక పిధమైన దేహముపరమాత్మకు లేదు - పరమాత్మకు దేహమున్నట్లుగా కనుపించుట అతని మాయయే.

11(7). "నపిద్యతే యస్య చ జన్మ కర్మవా" (ఇతని జన్మముకాని కర్మగాని ఎవరికిని తెలియని వాడు).

11(8). "యస్మాత్ అహం ఆది ః దేవానాం మహర్షీణాంచ న మమ అన్య ః ఆది ః పిద్యతే. అతః అహం అజః, అనాదిశ్చ , అనాదిత్వం అజత్వ హేతు ః" ( శ్రీ శంకర ః). (దేవతలకు మహర్షులకు కూడ నేనే 'ఆది ' (మొదలు) అగుటవలనను, నాకు ఇంకొకరు ' ఆది ' లేకపోవుటవలనను నేనే అజుడను, అనాదియు కూడ. ఆది లేకపోవడమే - అనాదిత్వమే, నాకంటె ఎవరూ ముందు

www.akshamala.org

ఉండువారు లేకపోవడమే -పుట్టుట లేకుండుటకు - అజత్వమునకు - కారణము).

11(9). "యోహి అభూత్వా భవతా నజాయతే ఇత్యుచ్యతే. నైవమాత్మా, అతః నజాయతే , యస్మాత్ ఏవం తస్మాత్ ' అజః ' " ( శ్రీ శంకరః) . ( ఎవడు ఇదివరకులేకుండా ఇప్పుడు ఉన్నాడో వాడు పుట్టినవాడని చెప్పబడును - ఆత్మ అటువంటిది కాదు, ఇది వఱకు ఉన్నది, ఇప్పుడూ ఉన్నది. అందుచేత ఆత్మ పుట్టినది కాదు - గనుక ' అజః ' ).

12(1). కర్మాయుత్త ఉత్పద్యాది రహితః, కర్మాయుత్త జన్మాది శూన్యః. ( కర్మ ఫలముగా గలుగు జన్మ మొదలగునవి లేనివాడు; కర్మ ఫలమనుభవించుటకు స్థూల శరీరము అవసరము. అటువంటి స్థూలశరీరముతో జన్మించని వాడు).

12(2). కర్మకృత జన్మాది రహితః, నిర్వికారత్వముచ్యతే. ( కర్మ మూలముగా కలుగు జన్మ మొదలగునవి లేనివాడు. స్వస్వరూపముతో ఎల్లపుడు ఉండువాడు - వికారములు - మార్పులు - లేనివాడు - ఒకప్పుడు పరమాత్మగా ఉండి ఒకప్పుడు శరీరము మొదలగు వాటిగా ఉండని వాడు. మార్పు చెందనివాడు).

12(3). కర్మ నిమిత్త జననాది రహితః, ఇచ్ఛామాత్ర పరికల్పిత శరీరయోగీ. (కర్మ కారణముగాగల జన్మ లేనివాడు; ఇష్టము వచ్చిన శరీరము కల్పించుకొను యోగి - యోగి వలె ఇష్టము వచ్చిన శరీరము కల్పించుకొనువాడు).

13. అయోనిజః - జీవః (పుట్టుటకు సాధారణస్థానమైన యోనినుండి జన్మించని వాడు).

14. "అపూర్వ దేహ సంబంధో జన్మ, తద్వర్జితో ప్యహం " ( గీతాభావప్రకాశము - 4 - 34). ( జన్మ మనగా అపూర్వదేహసంబంధము - ఇది వఱకు లేని దేహముతో సంబంధము - అట్టి సంబంధము లేనివాడు. అందుచేత ఆత్మ అజుడు).

15. "అజో నిత్య శ్శాశ్వతో(అ)యం పురాణో, నహన్యతే హన్యమానే శరీరే ". ( శ్రీమద్భగవద్గీత - 2 - 19). ( ఆత్మ నిత్యుడు, శాశ్వతుడు, మొదటినుండియు నున్నవాడు. శరీరము నశించగా నశించువాడు కాడు - అందుచేత అజుడు. ఎల్లకాలములందు ఉండువాడు - కనుక జన్మ లేనివాడు, మృత్యువు లేనివాడు. కనుక అజుడు).

16. " యతో యం సత్య ఏ వాస్తి తతో నోత్పద్యతే హ్యజః I కాలత్రయేపి సత్యత్వాజ్జ నిర్నైవాస్య విద్యతే II" (గీతాభావప్రకాశము 2 - 260). ( మూడు కాలములందు ఉండునది కనుక పుట్టుట అనునది లేనివాడు - అందుచేత ' అజుడు ').

17. " అసంభవస్తు సతో(అ) నుపపత్తేః " (బ్రహ్మ సూత్రములు - 2 - 3 - 9) (ఉత్పత్తి లేనటువంటి సద్రూపునకు జన్మ అసంభవము . సంభవించునది కాదు).

18. "నచాస్య కశ్చిజ్జనితా " ఇతి శ్రుతిః. (మట్టినుండి కుండ పుట్టుచున్నది - కుండకు మట్టివలె పరమాత్మకు పుట్టుకస్థానముకాని, పుట్టించు వస్తువు గాని లేదు).

19. " అజః శరీరగ్రహణాత్ సజాతః ఇతి కీర్త్యతే". (జన్మ లేని పరమాత్మ ఒక శరీరమును పొందుట చేత పుట్టినవాడు అని చెప్పబడుచున్నాడు- కాని అట్లు కాదు). ఎందుచేతననగా ఇ-

19(1). " ఏవం జన్మాని కర్మాణి హ్యకర్తు రజనః వర్ణయంతి స్మ కవయో వేద గుహ్యాని". (వేదములో రహస్య విషయములుగా చెప్పబడిన భగవంతుని యొక్క జన్మలు, కర్మలు అజుడు - జన్మ లేనివాడు -, అకర్త - ఏ కర్మలు చేయనివాడు. - అగు భగవంతుని గుఱించి కవులు వర్ణించి యున్నారు. మొదటే జన్మ లేనివాడు కనుక తర్వాత (అవతారములలో) ఎప్పుడైనను జన్మ ఉండదు. ఇట్లు అయినపుడు అవతారములలోని జన్మలు అనునవి అతని లీల. ఇంతే కాక భగవంతుడు అందఱిలోను అంతర్యామి రూపములోనుండి

అవసరమైన దేహమందు తన సత్తాస్ఫూర్తిని విజృంభింప చేసి, మానవ మాత్రునివలె ఆ దేహములో నటించిననూ తన పరమాత్మ తత్వముతో మానవాతీత చర్యలు చేయుటచేత అవతరించినట్లు భావింప బడుచున్నాడు - పరమార్ధ దృష్టిలో దేహములన్నియు పరమాత్మవే, అవన్నియు అవతారములే -పరమాత్మ ఆయా దేహములుగా, - విభూతులుగా - మారుచున్నాడు). ( చూడుము : - ' అవతారములు ').

19(2). ఈ విషయము శ్రీమదాంధ్ర మహాభాగవతములో ఈ క్రింది విధముగా చెప్పబడినది:-

(a). " జననము లేక, కర్మముల జాడలబోక సమస్త చిత్త వర్తI నుడగు చక్రికిం గవులు దార పదంబుల జన్మ కర్మముల్ I వినుతులు సేయు చుండుదురు వేద రహస్యములందు నెందుజూIచిన మఱిలేవు జీవునికి చెప్పిన కైవడి జన్మ కర్మముల్ II" ( శ్రీ మదాంధ్ర మహాభాగవతము - 1 - 3 - 37).

(b). "జననం బెందును లేని ఈశ్వరుడు దా జన్మించు టెల్లన్ విరో Iధి నిరాసార్థము; వీత కర్ముడగు నద్దేవుండు కర్మప్రవ Iర్తనుడౌ టెల్ల జరాచర ప్రకట భూత శ్రేణులన్ కర్మ వIర్తనులం జేయ దలంచి కాక, కలవే దైత్యారికిం గర్మముల్ II" ( శ్రీ మదాంధ్ర మహాభాగవతము - 3 - 1 - 72).

(c). " 'ఉ'. పుట్టువులేని నీక భవపుట్టుట క్రీడయ కాక పుట్టుటే I యెట్టనుడున్ భవాదిదశ లెల్లన జీవులయంద విద్య దా I జుట్టుచునుండు గాని, నిను జుట్టునదిం బలె బొంతనుండియుం I జుట్టగలేమి దత్క్రియల జొక్కని యొక్కటి గంటి మీశ్వరా II". ( శ్రీ మదాంధ్ర మహాభాగవతము - 10 - పూర్వ భాగము - 99). (జన్మము లేనట్టి నీవు అవతారములలో నీవు జన్మించితివి అనుట నీకు క్రీడ - ఆట. అంతేగాని అది నీకు నిజముగా జన్మము నొందుట కాదు. ఎందుచేతననగా - జన్మము మొదలగు దశలు షడ్భావ వికారములు. జీవునికి అవిద్య - నీ మాయ - వలన కలుగు చుండును. నిన్ను ఆశ్రయించుకొనియుండి నిన్నుకూడా ఆప్రకారమే ఆవరించియుండి మాయ నిన్నుతన వశములో నుంచుకొనినట్లు అగపడినను నిన్నేమీ చేయలేదు - నీవు నీ మాయను నీ వశములో నుంచుకొని యున్నావు. అందుచేత మాయవలన కలుగు జన్మము మొదలగు వికారములు నీకు లేవు. అందుచేత నీకు ఎప్పుడూ జన్మ లేదు. అందుచేత నీవు అజుడవు).

19(3). " స్వతస్స్వచ్ఛే బోధే విగలిత మహా మోహ తి మిరే I మయీశౌ ర్జన్మాదే ర్న భవతి కదా కాపి కలనా I స్వభక్తోద్ధారార్థం స్వయమహమజో ప్యాత్మ కలయా I చిదానందాకారం పునరివ సృజా మీద్య మమలం II" (గీతాభావప్రకాశము - 4 - 48, 49). (మహా మోహమనెడి అంధకారమును పోగొట్టునట్టి స్వచ్ఛమైన జ్ఞానము గల నాయందు జన్మ మొదలగునవి ఎప్పుడును కలుగవు. జన్మ లేనప్పటికీ నా భక్తుల నుద్ధరించుటకు నా కళా విశేషమున నా చిదానందాకారమును సృజించు చుందును). (పై శ్లోకమువలన తెలిసిన సారాంశమేమనగా భగవంతుడు యధార్థముగా జన్మ లేనివాడు. అవతారములలో జన్మించినట్లు చెప్పబడిన సందర్భములలో కూడ ప్రకృతితో సంబంధించిన జన్మ అతనికి లేదు. జన్మించినట్లు - అవతరించినట్లు - కనబడుట అతని మాయయే).

19(4). భగవంతుని యవతారములలో పది ముఖ్యమైనవిగా చెప్పబడుచున్నవి. వాటిలో మత్స్య, కూర్మ, వరాహ, నారసింహావతారములు వాటంతట అవి కలిగినట్లే

www.akshamala.org

చెప్పబడినవి. ఆ అవతారమూర్తులకు కారణము - తలిదండ్రులు చెప్పబడి యుండలేదు - "మ" వారి సర్వాకృతులం గలం డనుచు ప్రహ్లాదుండు భాషింప, స I త్వరుడై యెందును లేడు లేడను సుతున్ దైత్యుండు తర్జింప శ్రీ I నరశింహాకృతినుండె నచ్యుతుడు నానా జంగమ స్థావరో I త్కర గర్భంబుల నన్ని దేశముల నుద్దండ ప్రభావంబునన్ II" (శ్రీ మదాంధ్ర మహాభాగవతము - 7 - 8 -267). భగవంతుడు ఎక్కడ పడితే అక్కడ - అన్ని దేశములందు - చరాచర భూతములందు సూక్ష్మ నరసింహరూపముతో నుండి హిరణ్యకశిపుడు స్తంభమును కొట్టగా దానిలోనుండి స్థూల నరసింహ రూపముతో ఆవిర్భవించెను. ఇట్లావిర్భించుట జన్మించుట కాదు. వామనావతారమునుండి తలిదండ్రులు కలిగియున్నట్లు చెప్పబడియున్నది. అట్లు చెప్పుటకు అతని మాయయే కారణము. ఈ పది యవతారములు గాక మహానుభావులైనవారు కొందఱు - వ్యాసమహర్షి మొదలగువారు కొందఱు - భగవంతుని అవతారములని చెప్పబడిరి. (చూడుము :- శ్రీ మదాంధ్ర మహాభాగవతము 1 - 3 - 26). భగవంతుని లోనుండి పుట్టినవారందఱు, వారందఱిలోను భగవంతుని అంశ - చిచ్ఛక్తి - యున్నది. కనుక - భగవంతుని అవతారములు. ( "సహస్ర శీర్షం దేవం" ; "సహస్ర శీర్షా పురుషః సహస్రాక్షః సహస్ర పాద్ ") ఒకరికి ఇంకొకరికి తేడా ఉండుటకు కారణము వారిలో ఉన్న చిచ్ఛక్తిని ఆవరించియుండు మలిన ప్రకృతి వికారములే కావచ్చు). (చూడుము :- అవతారములు ' ).

20. "పురుషం శాశ్వతం దివ్యమాది దేవమజం విభుం I ఆహుస్త్వాం ఋషయ స్సర్వే దేవర్షిర్నా రద సథా I అసితో దేవలో వ్యాసః స్వయం చైవ బ్రవీషిమే II" (శ్రీ మద్భగవద్గీత - 10 - 12 , 13). (ఋషులందరూ, నారదుడు, వ్యాసుడు మొదలగు వారును, నువ్వు శాశ్వతుడవని - నిత్యుడవని - ఆది దేవుడవని, అన్నింటికి ప్రభువు అని, జన్మ లేనివాడవని చెప్పిరి. నీవు కూడ స్వయముగా నిట్లు చెప్పియుంటివి).

21. భగవంతుడు జన్మ లేనివాడు, మరణము లేనివాడు. మనము దేనిని భగవంతుడు - పరమాత్మ, పరబ్రహ్మ, పరతత్వము - అనుచున్నామో, దానినే ఆధునిక శాస్త్రజ్ఞులు - (Present day scientists) - "ENERGY" అనుచున్నారు, దానికి కూడ జననమరణములు లేవనుచున్నారు - - "Energy is neither created nor destroyed" - ఈ విషయము శ్రీ త్యాగరాజ స్వామి వారు - " ఆది అంతమేమి లేని అఖిలరూపుడైనవాని" అని శ్రీ రాముని కీర్తించియున్నారు).

244. <u>అజగరము</u> =

1. కొండచిలువ, కొండ పాము.

2. అజం చాగం గిరతి భక్షయతి. (మేక మొదలగువాటిని తినునది).

3. అక్రియః, తావన్మాత్రేవి ఉదాసీనః. (పని చేయక యుండునది. కొండచిలువ వలె పనిచేయక స్తబ్దుగా నుండునది).

245. <u>అజగరన్యాయము</u> =

1. అప్రయత్నముగా ప్రాప్తించిన దానినే అనుభవించుట.

2. కొండచిలువవలె కదలిక లేక పడియుండునది.

3. కొండచిలువ పెద్ద శరీరము గలది యగుటచేత కదలక మెదలక ఒకచోట పడియుండును, కదలిక లేకుండ పడి యుండుట వలన అది కఱ్ఱ అనుకొని జంతువులు దాని దగ్గరగా రాగా అట్లు వచ్చినవాటిని భక్షించుట. ఈ ప్రకారము ఉన్నచోటు కదలక అందినదానిని భక్షించుట - అప్రయత్నముగా ప్రాప్తించిన దానిని అనుభవించుట అజగరన్యాయము.

www.akshamala.org

246. **అజగరవ్రతము** = కొండచిలువవలె కదలికలేక యుండుట. ప్రాప్తించిన దానినే గ్రహించుట.

247. **అజగరవృత్తి** =

1. అజగరము అనగా కొండపాము - కొండచిలువ - దానివలె కదలక మెదలక పడియుండుట. అజగరవృత్తి: అజగరవృత్తి నవలంబించిన ఒకానొక ముని - అజగరముని. ఇతని వ్యాపారము ఈ క్రింది పిధముగా నుండెను : - తేనెటీగలు సమకూర్చుకున్న తేనె ఇతరులకు ఎట్లు ప్రాప్తించునో, లోభులు కర్చు చేయక, తాము అనుభపించక యుంచిన ధనము ఇతరులకు ప్రాప్తమైనట్లు, శ్రమపడినను ఫలితము దక్కదు అని, కొండచిలువ ఎక్కడికి కదలక తన దగ్గఱకువచ్చిన దానిని తినుచుండుటను చూచి, ఇది పాఠముగా గ్రహించి తాను కూడ కొండచిలువ వలె కొండొకచోటపడి యుండెను. ఈ పిషయము శ్రీమదాంధ్ర మహాభాగవతములో ఈ క్రింద రీతిగా చెప్పబడినది: - "సరఘల్ గూర్చిన తేనె మానవులకున్ సంప్రాప్తమైనట్లు లో ।భరతుల్ గూర్చిన పిత్తముల్ పరులకున్ బ్రాప్తించు;బ్రాప్తాసియై । తిరుగంబోని మహోరగంబు బ్రతుకున్ దీర్ఘాంగమై యుండి యుం ।జిరకాలంబగు వాని పర్తనము నేజింతించి యే కాంతినై ॥" 'క' అజగరమును జుంటీగయు । నిజగురువులుగా దలంచి నిశ్చింతుడపై । పిజనస్థలి గర్మంబుల ।గజబిజి లేకున్నవాడ గౌరవ వృత్తిన్ ॥. ( శ్రీమదాంధ్ర మహాభాగవతము - 7 - 13 - 436, 437).

2. అజగరముని ఈ అజగరవృత్తిని ఎట్లునడిపెనో శ్రీ మదాంధ్ర మహాభాగవతములోనే పర్ణింపబడినది :- ' సీ ' అజినవల్కల దుకూలాంబరంబులు గట్టి అయిన గట్టకయైన నలరుచుందు । నాందోళికా రథహయనాగముల నెక్కియైన నెక్కకయైన నరుగుచుందు । గర్పూరచందన కస్తూరికా లేపమైన భూరజమైన నలదికొందు । భర్మ శయ్యలనైన బర్ణశిలా తృణ భస్మంబులందైన బండుచుండు ।మానయుక్తమైన మానహీనంబైన । దీయనైన మిగులదిక్తమైన । గుడుతు సగుణమైన గుణ వర్జితంబైన । నల్పమైన జాల నధికమైన ॥. "క". లేదని ఎవ్వరినడుగను । రాదని చింతింప బరులు రప్పించినచో । గాదని యెద్దియు మానును । ఖేదము మోదమును లేక క్రీడింతు మదిన్ ॥. ' క ' నిందింప పరులనెన్నడు । పందింప ననేకపీడవచ్చిన మదినా ।క్రందింప పిభవములకా । నందింప బ్రకామ పర్తనమున నధిపా "వ" ఇట్లు కోరికలులేక యొక్కసమయంబున దిగంబరుడనై పిశాచంబు చందంబున నుండుచు బెక్కుదినంబులుం గోలెచెను బాప పర్తనంబు గైకొని నిమీలిత లోచనత్వంబున నేకాంత భావంబు పిష్ణునియందు జేర్చి - - -" ( శ్రీ మదాంధ్ర మహాభాగవతము - 7 - 13 - 438 to 441).